18 సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
29 మార్చి 2025 | శనివారం | పేజీలు : 14


# ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 28)ః రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా వికారాబాద్‌లోని చిగుళ్లపల్లి గ్రౌండ్‌లో మహబూబ్ అలీఖాన్ నవాబ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ప్రార్థనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఉపవాస దీక్షను విరమింపచేసారు. ఈ కార్యక్రమంలో గ్యాక్ ట్రస్టి గడ్డం అనన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

దీక్షను విరమింపజేస్తున్న దృశ్యం.

# దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 28):దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవా రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... యువత తలుచుకుంటే ఎంతటి కష్టమైన పని అయినప్పటికీ ఛేదించగలుగు తారన్నారు. యువత గొప్ప లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని తెలిపారు. నచ్చిన రంగాల్లో యువత ప్రత్యేక సాధనతో పాల్గొని దేశ, విదేశాల్లో తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. క్రీడా, సాంస్కృతిక ఇతర వైవిద్య రంగా ల్లో రాణించేలా కృషి, పట్టుదలతో గ్రామస్థాయి నుం డి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభను కనబరచు కోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకు వస్తూ ప్రోత్సహిస్తుందని వాటిని అందిపుచ్చుకొని తమ జీవితాల్లో అనుకున్న గమ్యాలకు చేరే విధంగా పాటుపడాలని యువతకు సూచించారు.ఎందరో మహనీయులు దేశ ఐక్యత కోసం కృషి చేసిన వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభ్యున్నతికి పాటుపడాలని ఆయన సూచించారు.

## అక్రమ మైనింగ్ మట్టితో వ్యాపారులు
# జోరుగా ఇటుక బట్టీల తయారీ

- ఇటుక బట్టీలలో వలస కూలీల పిల్లల బాల్యం మగ్గిపోతున్న పట్టించుకోని అధికారులు
- అధికారుల చేతివాటంతో అర్ధరాత్రి అక్రమ కల్ప రవాణా




చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 28)ః చౌడాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటుక బట్టీల వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని కొందరు వ్యాపారులు మైనింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ మైనింగ్ మట్టిని వాళ్ల ఇష్టానుసారంగా నిలువ చేసుకొని అదే మట్టితో అధికారుల అండతో జోరుగా ఇటుక బట్టీలను తయారు చేస్తూ గ్రామాలకి అందుబాటులో పెట్టి బట్టిలను కలపతో



## మాడ్గుల - కలకొండ బిటి రోడ్డుకు
# మరమ్మత్తులు చేపట్టాలి

- కోలుకాలువ నుండి కిలోమీటర్ మేర కంకరతేలి గోతులమయంగా మారిన బిటిరోడ్డు
- యేండ్ల కాలంగా మరమ్మత్తులు లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న బిటిరోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి
- బిజెపి సీనియర్ నేత ఎమ్మె శ్రీశైలం

## రేషన్ కార్డు ఉంటేనే...
# రాజీవ్ యువ వికాసం

- పథకం అమలుకు సర్కారు లంకె
- క్షేత్రస్థాయిలో తప్పని తిప్పలు
- కుటుంబంలో ఒక్కరికే అవకాశం
- మండల స్థాయిలో స్క్రీనింగ్
- జనాభా నిష్పత్తి ప్రకారమే యూనిట్లు
- రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలు జారీ

**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యువతను ఊరించి ఉసూరు మనిపిస్తుంది. రేషన్ కార్డు ఉంటేనే పథకానికి అర్హులని సర్కారు షరతులు విధించడమే అందుకు కారణం. మండల స్థాయిలో స్క్రీనింగ్ చేయడంతో పాటు, ఆపై సదరు జిల్లా మంత్రి ఆమోదం పొందితేనే రుణాలు మంజూరయ్యేలా నిబంధనలు రూపొందించింది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఈ పథకానికి సంబంధించి ఏప్రిల్ 5వ తేదీ వరక దరఖాస్తులు స్వీకరించి, జూన్ 2లోపు లబ్ధిదారులను ఎంపిక చేసి ఆర్థిక సాయం అందిస్తామని సర్కారు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. రేషన్ కార్డులు లేని చాలా కుటుంబాలు ఇటీవల అనేకమార్లు దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. దీంతో క్షేత్ర స్థాయిలో యువతకు తిప్పలు తప్పడం లేదు.**






**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 28) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యువతను ఊరించి ఉసూరుమనిపిస్తుంది. కుటుంబంలో ఒక్కరికే అవకాశం కల్పించడమేగాక, రేషన్ కార్డు ఉంటేనే పథకానికి అర్హులని సర్కారు షరతులు విధించడమే అందుకు కారణం. మండల స్థాయిలో స్క్రీనింగ్ చేయడంతో పాటు, ఆపై సదరు జిల్లా మంత్రి ఆమోదం పొందితేనే రుణాలు

## అర్హులైన ప్రతి రైతుకు
# త్వరలోనే రుణమాఫీ చేస్తాం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఆరుట్లలో మినీ కూరగాయల మార్కెట్ భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 28): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఉంటుంద ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్ర వా రం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, కొత్తూరు, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట, నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్దిదారులకు రు.24 లక్షల 5 వేల విలువగల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను, కొత్తూరు మండలానికి



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# మాడ్గుల – కలకొండ బిటి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

★కోలుకాలువ నుండి కిలోమీటర్ మేర కంకరతేలి గోతులమయంగా మారిన బిటిరోడ్డు

★యేండ్ల కాలంగా మరమ్మత్తులు లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

★సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న బిటిరోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి : బిజెపి సీనియర్ నేత ఎమ్మె శ్రీశైలం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 28): మాడ్గుల మండల కేంద్రం నుండి కలకొండ గ్రామానికి రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మించిన బిటిరోడ్డు పలుచోట్ల బిటి దెబ్బతిని గోతులమయంగా మారింది. ప్రధానంగా మాడ్గుల – ఆమనగల్లు ప్రధాన రహదారిని అనుసరించి కోలుకాలువ నుండి సుమారు కిలోమీటరు మేర ఈ బిటిరోడ్డు కంకరతేలి పూర్తిగా గోతులమయంగా మారడంతో నిత్యం ఈ రహదారిలో రాకపోకలు సాగించే పాదచారులు మొదలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండేళ్ళ కిందట ఈ రహదారి గుండా హైద్రాబాద్ పరిసర ప్రాంతాల ఇటుకబట్టీలకు మట్టిని తరలించే టిప్పర్లు వందల సంఖ్యలో రాకపోకలు సాగించడంతో ఈ రహదారి పూర్తిగా దెబ్బతినడంతో అప్పట్లో స్థానికులు అట్టి వాహనాలను నిలిపివేసి ఆందోళన చేపట్టారు. దీంతో సదరు మట్టిలోడ్ టిప్పర్ల కాంట్రాక్టర్ మొక్రంమట్టితో ఈ రహదారిని కొంతమేర మరమ్మత్తు చేపట్టినా తదనంతరం ఈ రహదారి మరమ్మత్తు విషయాన్ని సంబంధితశాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. అదేవిధంగా ఈ రహదారిలో 2018 వ సంవత్సరంలో నిర్మించిన భారి వంతెన సైతం పలుచోట్ల ధ్వంసమై ప్రమాదకరంగా మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు స్పందించి దెబ్బతిన్న కలకొండ బిటిరోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

### గోతులమయంగా మారిన బిటిరోడ్డును పునఃనిర్మించాలి

ఎమ్మె శ్రీశైలం, బిజెపి సీనియర్ నేత– మాడ్గుల



మాడ్గుల – ఆమనగల్లు డబుల్‌రోడ్డు నుండి ఆమనగల్లు – చారగొండ డబుల్‌రోడ్డుకు అనుసంధానంగా కలకొండ వరకు గతకొన్నేండ్ల కిందట నిర్మించిన బిటిరోడ్డు కోల్‌కాలువ నుండి కిలోమీటర్ మేర చాలచోట్ల దెబ్బతిని గోతులమయంగా మారింది. దీంతో ఈ రహదారి మీదుగా వివిధ గ్రామాలు, తాండాలకు రాకపోకలు సాగించే వాహనదారులు, రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి నిర్వాహణపై అటు పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు అప్పటి ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దెబ్బతిన్న కలకొండ బిటిరోడ్డును పునఃనిర్మించేలా చర్యలు చేపట్టాలి.

# అర్హులైన ప్రతి రైతుకు త్వరలోనే రుణమాఫీ చేస్తాం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 28) : అర్హులైన ప్రతి రైతుకు త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న కూరగాయల మార్కెట్ మినీ భవనంకు, నోములలో ఉన్న సహకార సంఘం భవనం ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని, సరిదిద్దే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. హామీల అమలులో ఆలస్యం అయినా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తాం అని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడమే మా ప్రజా పాలన లక్ష్యమన్నారు. ఉగాది నుండి అర్హులైన పేదలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల పంపిణీలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి 5వేల ఇండ్లను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు 20 వేల ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని , అర్హులైన ప్రతి ఒక్క యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వంలో అవినీతి పరుల భరతం పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ యాదయ్య, డైరెక్టర్‌లు రాంరెడ్డి, జెనిగే వెంకటేష్, రమేష్, జనార్దన్ రెడ్డి, పద్మ, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్, ఎంపివో ఉమారాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ నరేందర్ రెడ్డి, జయానందం, కావలి శ్రీనివాస్, కొర్ర శ్రీనివాస్ నాయక్ బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, కొర్ర శ్రీనివాస్ నాయక్ మాదగోని జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లు ప్రజా స్వామ్యంపై గొడ్డలి పెట్టు..

**–వక్ఫు సవరణ చట్టం ను వెంటనే విరమించాలీ**

**- చౌదరి గూడెం లో ముస్లింల నిరసన**



జిల్లేడు–. చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(. మార్చి. 28):. చౌదరి గూడెం లో శుక్రవారము నాడు స్థానిక మసీదు దగ్గర ముస్లింలు నల్ల బ్యాడ్జిలు ధరించి మేన్ రోడ్ లో నిరసనలు తెలుపు కుంటు తహశీల్దార్ కార్యాలయంలో ఎం ఆర్ ఓ జగదీశ్వర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరము సయాధ్ హాఫీజ్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును ప్రజాస్వామ్యం పై,. రాజ్యాంగం పై దాడిగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు ఈ రోజు మండల పరిధిలోని ముస్లింలు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన చే శమని హాఫీజ్ తెలిపారు. బిజెపి నిరంతరంగా ఎన్నొ కుట్రలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతము మళ్లీ వాక్ఫు సవరణ చట్టం అనే బిల్లును తీసుకొచ్చారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో కొన్ని చట్టాల ఏర్పాటుచేసిన సంస్థల స్థాయి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫు నిర్వచనాన్ని మార్చారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి వారు ప్రస్తుతం ఉన్న చట్టం లోని కొన్ని నిబంధనలను తొలగించారని,. వక్ఫు భూములను అక్రమించినవరి. కి రక్షణ కల్పించే విధంగా మార్పులు చేశారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వక్ఫ్ సవరణ బిల్లును విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్. అజ్మరి. ఏజాషలి. మైముద్. అన్వర్. చోట మియ, రహీమ్. తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చు 28) ఇంటి పన్నుల వసూల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే గ్రామ కార్యదర్శులపై చర్యలు తప్పవని డిపిఓ సురేష్ మోహన్ అన్నారు. మోకిల లోని లాపాలోమా విల్లాలలో ఆయన ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తో కలిసి శుక్రవారం రోజున ఇంటింటికి తిరిగారు. సకాలంలో ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు చెల్లించాలని ఆయన విల్లాల యజమానులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 100% పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. పన్నులు చెల్లించని ఇంటి యజమానులకు జప్తు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. తడి,పొడి చెత్తను వేరు చేయడంతో పాటుగా, ప్లాస్టిక్ నిషేధం విషయంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజ్, మో కిల కార్యదర్శి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజీ తరువాయి...** చెందిన 28 మంది, కొందుర్గు మండలానికి చెందిన 53 మంది, చౌద రిగూడ మండలానికి చెందిన 42 మంది, కేశంపేట మండలానికి చెందిన 72 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద రు. 2 కోట్ల18లక్షల10 వేల116 విలువైన చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తుందని, ప్రజలకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ప్రజా సంక్షేమ ఫథకాల అమలులో ఏమాత్రం వెలితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగానే మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేస్తారని ఇందులో ఎలాంటి అనుమానాలు ఉండకూడదన్నారు. ఉగాది, రంజాన్ పర్వదినాలకు సంబందించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జంగ నర్సింహ్మా యాదవ్, చలివేంద్రపల్లి రాజు, హరినాథ్ రెడ్డి, చెన్నయ్య, సుదర్శన్ గౌడ్, వీరేశం, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, గంద్రాతి బాల్‌రాజ్‌గౌడ్, హరినాథ్ రెడ్డి, చంద్రకాంత్, యాదగిరి యాదవ్, చెంది తిరుపతి రెడ్డి, సుదర్శన్, రఘు నాయక్, సీతారాం, అషోక్, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# తైబజారును దక్కించుకున్న బ్యాగరి శ్రీనివాస్

**–రూ.11లక్షల20వేలు పలికిన తైబజారు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 28) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని వారంతపు సంత(తైబజారు)కు శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి పి.శ్రీధర్ సమక్షంలో తైబజారు వేలం పాట నిర్వహించారు.వేలం పాటలో నలుగురు పోటీదారులు పోటీ పడగా 2025–26సంవత్సరంకు సంబంధించి చేవెళ్లకు చెందిన బ్యాగరి శ్రీనివాస్ రూ.11లక్షల20వేలకు దక్కించుకున్నారు. 2023లో రూ.7లక్షల5వేలకు దక్కించుకున్నారు. 2024లో వేలం పాటకు పోటీదారులు ఎవరు రాకపోవడంతో 20శాతం పెంచి రూ.8లక్షల88వేలకు శ్రీనివాస్ దక్కించుకున్నారు. ముచ్చటగా 3వ సారి బ్యాగరి శ్రీనివాస్ తైబజార్‌ను దక్కించుకున్నారు. రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి పి.శ్రీధర్ మాట్లాడుతూ.... తైబజారు దక్కించుకున్న వారు మొదటి విడతలో 50శాతం డబ్బులు చెల్లించి మిగిత డబ్బులను వాయిదాల పద్ధతిలో డబ్బులు చెల్లించాలని, ప్రతి గురువారం సంత ఉంటుందని తెలిపారు. తైబజారును వేలం పాటలో దక్కించుకున్న వారికి ఏడాది పాటు ఈ సంత ఉంటుందన్నారు. తైబజారుకు వచ్చే వ్యాపారులకు, వినియోగదారులకు మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తైబజార్ నిర్వాహకులు బ్యాగరి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం తైబజారు దక్కించుకున్న బ్యాగరి శ్రీనివాస్‌కు జిల్లా ప్రత్యేకాధికారి నియామక పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కార్యదర్శి రాఘవేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గోర్ బోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలన్న రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చారిత్రాత్మకం

**▸▸ గిరిజన, బంజారాల బాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మాణాన్ని కేంద్రం గుర్తించాలి:ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 28): ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన, బంజారాల బాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని తీర్మాణించడం చారిత్రత్మక నిర్ణయమని మాడ్గుల మండలం చెట్లగుట్టతాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్ అన్నారు.గోర్ బోలిని రాజ్యాంగంలో చేర్చి గిరిజన, బంజారాల బాషగా గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వంతో పాటు విపక్ష పార్టీలంతా ఏకగ్రీవంగా చేసిన తీర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం గోర్‌బోలి బాషను గుర్తింపులోకి తెచ్చేందుకు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా గిరిజన, బంజారాలు స్వాగతిస్తున్నట్లు బాలునాయక్ వివరించారు. గోర్ బోలి బాష ప్రాముఖ్యత, గిరిజన, బంజారాల జీవనశైలిని అసెంబ్లీలో వివరించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏకగ్రీవ తీర్మాణానికి కృషిచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి లంబాడీహక్కుల పోరాటసమితి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# మంత్రి సీతక్కను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 28)ః తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ – రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి సీతక్కని, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుని ప్రజాభవన్‌లో కలిసి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శుల సర్వీసు మరియు ఎఫెక్టివ్ డేట్ కి సంబంధించిన ప్రాసెస్ మొదలు పెడుతూ నిన్న సర్క్యులర్ విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా జాయిన్ అయినటువంటి తేదీనే ఎఫెక్టివ్ డేట్ గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నాగరాజు, ట్రెజరర్ శశిధర్ గౌడ్, లతో కలిసి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ శెట్టి, నరేందర్ రెడ్డి, సంజీవ్ కుమార్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డు ఉంటేనే... రాజీవ్ యువ వికాసం



మొదటిపేజీ తరువాయి... మంజూరయ్యేలా నిబంధనలు రూపొందించింది. మరోవైపు ఇప్పటికే రుణాల కోసం చేసుకున్న దరఖాస్తులపై ఎలాంటి స్పష్టతనివ్వలేదు. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఈ పథకానికి సంబంధిం చి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించి, జూన్ 2లోపు లబ్ధిదారులను ఎంపిక చేసి ఆర్థిక సాయం అందిస్తామని సర్కారు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమే. రేషన్ కార్డులు లేని చాలా కుటుంబాలు ఇటీవల అనేకమార్లు దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. దీంతో క్షేత్ర స్థాయిలో యువతకు తిప్పలు తప్పడం లేదు.

**పథకం మార్గదర్శకాలు ఇలా...:**

మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా వర్గాలకు యూనిట్ల మంజూరు.

- గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల వార్షిక ఆదాయం మించకూడదు.
- రేషన్ కార్డు తప్పనిసరి. ఒకవేళ లేనట్లయితే ఆదాయం సర్టిఫికెట్ ఉండాలి.
- వ్యవసాయేతర యూనిట్లకు సంబంధించి 21-55 ఏండ్లవారు అర్హులు. వ్యవసాయ సంబంధిత యూనిట్లకు 60 ఏండ్లు మించకూడదు.
- కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం. ఐదేండ్లు దాటితేనే మరొకరికి ఛాన్స్.
- లోన్ కోసం బ్యాంక్ కాన్సెంట్ పత్రం ఉండాలి.
- మొదటి దరఖాస్తుదారులకు తొలి ప్రాధాన్యం. మొత్తం మంజూరైన యూనిట్లలో 25 శాతం మహిళలకు కేటాయిస్తారు. అందులోనూ ఒంటరి మహిళ, వితంతు మహిళలకు ప్రాధాన్యం.
- దివ్యాంగులకు 5 శాతం. తెలంగాణ ఉద్యమకారులు, ఎస్సీ వర్గీకరణ అమర వీరుల కుటుంబాలకు ప్రాధాన్యం.

**ఇప్పటికే స్వయం ఉపాధి పొందుతున్నవారికి కావాల్సిన పత్రాలు :**

ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగం అయితే డ్రైవింగ్ లైసెన్స్ - వ్యవసాయ రంగమైతే పట్టాదారు పాస్బుక్, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫొటో, మండలస్థాయి కమిటీ జారీ చేసే సర్టిఫికెట్.

**దరఖాస్తు విధానం.. లబ్ధిదారుల ఎంపిక :**

ఆన్లైన్లో ఓబీఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ మానిటరింగ్ సిస్టం) వెబ్సైట్లో దరఖాస్తు చేసు కోవాలి. ఆన్లైన్ అప్లికేషన్ కాపీకి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జత చేసి మండల ప్రజాపాలన సేవా కేంద్రాలు (ఎంపీడీవో), పురపాలక సంఘం కమిషనర్ కార్యాలయంలో అందజేయాలి. దరఖాస్తులను తొలుత ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ నియమించిన ప్రత్యేక అధికారి, బ్యాంకు మేనేజర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ కార్పొరేషన్ల ప్రతినిధులు, డీఆర్డీఏ ప్రతినిధులతో ఏర్పాటైన మండల కమిటీ పరిశీలిస్తుంది. అర్హుల జాబితాను సిద్ధం చేసి జిల్లా స్థాయి కమిటీకి పంపుతుంది. కలెక్టర్ నేతృత్వంలోని జిల్లాస్థాయి కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఈ కమిటీలో కలెక్టర్ చైర్మన్, డీఆర్డీఏ పీడీ కన్వీనర్, అడిషనల్ కలెక్టర్, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ జీఎం, కార్పొరేషన్ల ఈడీలు, మైనార్టీ, డిసెబుల్డ్, ఉమెన్ వెల్ఫేర్ ఏడీలు, పీడీలు, జిల్లా ట్రైబర్ వెల్ఫేర్ ఆఫీసర్, లీడ్ బ్యాంకులకు సంబంధించిన జిల్లా మేనేజర్ సభ్యులుగా ఉంటారు. లక్ష్యానికి అనుగుణంగా ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ప్రకారం లబ్ధిదారుల జాబితా రూపొందిస్తారు. చివరికి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం పొందాల్సి ఉంటుంది. అనంతరం లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేస్తారు. 100 శాతం సబ్సిడీ రుణాలను నేరుగా లబ్ధిదారులకు అందజేస్తారు. అయితే యూనిట్ ఏర్పాడిన తొలుత 80 శాతం నిధులే విడుదల చేస్తారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత మిగతా 20 శాతం మంజూరు చేస్తారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత నేరుగా ఆయా ఏజెన్సీలకు నిధులను బ్యాంకు విడుదల చేస్తుంది. అవసరమైతే రుణాలను పొందినవారికి ఆయా రంగాల్లో 15 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. యూనిట్ల గ్రౌండింగ్ పూర్తిచేసిన అనంతరం యూటిలిటీ సర్టిఫికెట్లను (యూసీ) అధికారులు ప్రభుత్వానికి సమర్పించాలి.

**ఆదాయ సర్టిఫికెట్ ఎలా..? :**ఈ పథకాన్ని సర్కారు రేషన్ కార్డుతో ముడిపెట్టింది. రేషన్ కార్డు లేకుంటే ఆదాయం సర్టిఫికెట్ను పెట్టాలని సూచించింది. అయితే ఆదాయ సర్టిఫికెట్ జారీకి రెవెన్యూ అధికారులు రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఇక ఇప్పటికే బీసీ బంధు, మైనార్టీ బంధు, ట్రైకార్, తదితర కార్పొరేషన్ల రుణాల కోసం ఆయా వర్గాలకు చెందినవారు భారీగా దరఖాస్తు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండాపోయింది. ఆన్లైన్లో ఆధార్ కార్డు నెంబర్ ఎంట్రీ చేయగానే, ఇప్పటికే రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అప్లికేషన్ తిరస్కరణకు గురువుతున్నది. మరోవైపు సర్కారు ఆ దరఖాస్తులను పరిగణనలోకి తీసు కుంటారో, లేదో స్పష్టతనివ్వలేదు.

# దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం



మొదటిపేజీ తరువాయి... యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అధికారులకు సూచించారు. ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక, వ్యాపార రంగాల్లో సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చెడు వ్యసనాలకు గురికాకుండా, సమాజంలో మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా యువత వృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాటలు, జానపద, పల్లె నృత్య, సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్, కవిత్వ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఐసయ్య, డివైఎస్ఓ హనుమంతరావు , డిఎం అండ్ హెచ్ఓ వెంకటరవణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మల్లిఖార్జున్, రామ సుబ్బారెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యను అందించాలి



దోమ మేజర్‌న్యూస్ (మార్చి 28)ః
మండల కేద్రంలో ప్రదానోపాధ్యాయుల సమావేశాన్ని దోమ మండల విద్యాధికారి వెంకట్ నిర్వహించారు. ఈ సమావేశనికి దోమ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామ నాయక్ హాజరై పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వడం ఉపాధ్యాయుల బాధ్యత అన్ని అన్నారు.యూనిఫామ్, నోట్ బుక్ ,పాఠ్యపుస్తకాలు సరైన సమయానికి విద్యార్థులకు ఇవ్వాలన్నారు.

అలాగే దోమ విద్యాధికారి వెంకట్ మాట్లడుతూ పాఠశాల యూనిఫామ్ కుట్టడానికి మండల మహిళ సమైక్య సంఘానికి ఇవ్వడం జరిగింది అన్నారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ 100% అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి ఈఖీఖీ అటెండెన్స్ ,యం డి యం మెస్సేజ్ 100% ప్రతి రోజు పూర్తి చెయ్యాలి ,బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి, సి డబ్లు ఎస్ ఎన్ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించాలి,ఎఫ్ ఏ 1,ఎఫ్ ఏ 2,ఎఫ్ ఏ 3,ఎఫ్ ఏ 4,ఎస్ ఏ 1ఆన్లైన్ చేయాలన్నారు. అలాగే మండలంలో సుమారు 12 సంవత్సరాల నుండి సిఆర్‌పిగా విధులు నిర్వహించి 2008 డిఎస్సికి సెలెక్ట్ అయిన దోమ కాంప్లెక్స్ సిఆర్‌పి సతీష్ కుమార్ ను ప్రదానోపాధ్యాయుల సమావేశం లో దోమ ఎంపీడీఓ ,యంఇఓ ,ప్రధానోపాధ్యాయులు లు యం ఆర్ సి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల మహిళ సమైక్య అదేక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ మట్టితో వ్యాపారులు జోరుగా ఇటుక బట్టీల తయారీ



బట్టిలకు అక్రమ కలప రవాణా చేస్తున్న దృశ్యం

మొదటిపేజీ తరువాయి... కాలుస్తూ పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ గ్రామ ప్రజలను రోగాల బారిన పడేస్తూ హానికలుగజేస్తు న్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వలస కూలీల పిల్లలను బడికి పంపించ కుండా బట్టీలలోనే పనిచేస్తూ వారి బాల్యం అంతా భట్టిలలో నే బంది అవుతున్న అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. అధికా రుల నిర్లక్ష్యం వల్ల పలక బలపం పట్టవలసిన చిన్నారులు ఇటుక బట్టీలలో ఇటుకలు చేస్తూ,ఇటుకలు మోస్తూ భట్టిలలోనే బాల్యాన్ని బంధి చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారుల అండతో అర్ధరాత్రిలలో అక్రమ కలపను రవాణా చేస్తూ అధికారుల చేతివాటంతో ఇటుక బట్టిలా కాడికి రవాణా చేస్తున్న కలప వ్యాపారులు .ప్రకృతిని కాపాడవలసిన



అధికారులే ప్రకృతిలో ఉన్న చెట్లను నరుకుతు కాలుష్యం పెరిగేలా ప్రకృతిని నాశనం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు. కలపతో ఇటుక బట్టీలను కాల్చడం వల్ల పొగ అంతా ఇండ్లలో కమ్ముకొని రోగాల బారిన పడుతున్నామని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై తగిన చర్యలు తీసుకుంటారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదుః** తహసిల్దార్ ప్రభులు చౌడాపూర్ మండల కేంద్రంలో కానీ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తయారు చేసే ఇటుక బట్టిలకు కాని కలప కొట్టుకోవడానికి గానీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేము. అనుమతుల కొరకు ఇటుక బట్టిల వ్యాపారులు ఎవరు రాలేదు.

**LOSS OF DOCUMENTS**

నేను డి. విజయ లక్ష్మి, డి.ఎస్. చంద్రశేఖర్ యాదవ్ గారి సతీమణి, నివాసం: ఇంటి నం. 17-136/3, ప్లాట్ #802, స్వర్ణపురి కాలనీ, అమీన్‌పూర్ విలేజ్, సంగారెడ్డి మండలం, తెలంగాణ రాష్ట్ర వాసి అయిన నేను, (తేదీ: 18/03/2025) మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు, నాగారం మునిసిపాలిటీలోని రాజ్-సుఖ్ నగర్ లో గల మా మామ గడ్డం మహేష్ గారి ఇంటికి వెళ్ళి, ఇంటి లోన్ విషయమై వారితో మాట్లాడి, తిరిగి ఆటోలో వెళ్ళిపోతుంటే, మార్గమధ్యలో రాజ్-సుఖ్ నగర్ నుంచి నాగారం పిస్తా హౌస్ రెస్టారెంట్ మధ్యలో ఏదో తెలియని స్థలంలో మా నాన్నగారు, P.V. Krishnaiah గారి ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ విక్రయపత్రం నెం. 1404/1995, సేల్ డీడ్ ఒరిజినల్ పత్రం గమనించకుండా జారీ పడిపోయినట్లు కనిపించింది. వెంటనే, నేను వచ్చిన దారిన తిరిగి వెతికినా ఆ పత్రం దొరకలేదు. కాబట్టి, ఈ విషయాన్ని మా యొక్క ఫోన్ నెంబర్ అయిన 9000924207 నకు తెలియజేసి, ఆ పత్రం ఎవరికైనా లభించినట్లయితే, మేము దానిని తీసుకోవడానికి వచ్చి తీసుకోగలము.

Counter Signed by

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

## ప్రజా సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 28): వేసవికాలం నేపథ్యంలో అధికారు మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రజల అవ సరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో బాగంగా ట్యాంకర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేయని బోర్లు ఏవైనా వుంటే వెంటనే వాటికి మరమ్మత్తులు చేయించాలని సూచించారు. కాలనీల్లో డ్రైనేజి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాల ఏర్పాటు, దోమల బెడద నుండి ఉపశమనం కోసం ఫాగింగ్ చేయాలని సూచించారు. మున్సిపాలిటీకి సంబందించి టియుఎఫ్ఐడిసి నిధులు మరో పది రోజుల్లో వస్తాయని వీటితో అన్ని పనులు పూర్తి చేసుకోవచ్చన్నారు. ఈ సందర్బంగా సిబ్బంది కొరత ఉందని ఎమ్మెలే దృష్టికి అధికారులు తేవడంతో వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలతో అదికారులు, సిబ్బంది మంచిగా ప్రవర్తించాలన్నారు. ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసి వారికి సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సునిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 28): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి  మామిడి తోటలో డ్వాక్రా మహిళలందరూ ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ  మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే సబితా రెడ్డి  మాట్లాడుతూ... తెలంగాణ సాంప్రదాయాలలో వనభోజనాలు అనగా ప్రకృతిలో, సాధారణంగా  చెట్లల్లో, ఉద్యానవనంలో, కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో కలిసి భోజనం చేయడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమాన్ని కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణలో ఈ పండుగలు, ప్రత్యేక సందర్భాలు లేదా పర్యాటక యాత్రల సమయంలో ఆచరించే ఆనందదాయకమైన మన సాంప్రదాయం అన్నారు.తెలుగు సంస్కృతిలో, వనభోజనాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయన్నారు.ఉగాది, శ్రీరామనవమి లేదా ఇతర పండుగల సమయంలో కుటుంబసభ్యులు, స్నేహితులు కలిసి ప్రకృతిలో సమయాన్ని గడిపి, స్వయంగా తయారు చేసిన వంటలతో ఆనందంగా భోజనం చేస్తారు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డ్వాక్రా మహిళలు, కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ 2024 బిల్లు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో శాంతియుత  నిరసన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 28): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు 2024 వ్యతిరేకంగా ముస్లీంలు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. రంజాన్ చివరి శుక్రవారం కావడంతో జమాతుల్ విధా  సందర్భంగా ఇండియా ముస్లీం లా బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం కందుకూరు మండలం నేదునూరు జామియా మసీద్ వద్ద గ్రామ ముస్లీం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్, జామియా ముస్లీం సంఘం అధ్యక్షులు ఎండి.నిజాముద్దీన్, ఎండి ఇబ్రాహిం, ఎండి.మున్వర్, ఎండి.పర్వేజ్, అజరుద్దీన్, అలీమ్‌బేగ్, సల్మాన్, సర్ధార్, అన్వర్,నయిమ్ బేగ్, నదీమ్, ఫయాజ్, అప్సర్ అంజోద్దిన, ఇంతియాజ్, సద్దాం, మజర్,అక్బర్, అవైస్, సర్వర్, సమీర్, జావీద్, ఎండి అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుధ్ద్య నిర్వాహణకు ప్రత్యేక చొరవ

**-కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుధ్ద్య నిర్వాహణే ధ్యేయంగా పని చేస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు పారిశుధ్ద్య పనులను పరిశీలించారు. ఈ మేరకు 12 వ డివిజన్‌లో అప్పా జంక్షన్ ప్రధాన రహదారిలో, 13 వ డివిజన్‌లో పీరంచెరువు ప్రధాన రహదారిలో మీడియన్ అండ్ ఎవెన్యూ ప్లాంటేషన్‌కు వాటరింగ్, 11 వ డివిజన్‌లోని దర్గా ఖలీజ్ ఖాన్‌లో ప్లాంటేషన్ ఏరియా క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కార్పోరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు పారిశుధ్ద్య నిర్వాహణకు సహకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే యుద్ధంలో అందరూ కృషి చేయాలన్నారు. ప్లాంటేషన్, క్లీనింగ్ పనులు సైతం సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మీర్జా తౌఫిక్, శాంసన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో సి.ఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి చిత్రపటాలకు క్షీరాభిషేకం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 28): గిరిజన, బంజారాల బాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీంగా తీర్మాణించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కడ్తాల్  మండల కేంద్రంలో సేవాలాల్ సేనా రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నేత  జర్పుల లక్పతినాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుల చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీశైలం-హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ తాండాల గిరిజన నాయకులు, కార్యకర్తలతో పాటు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేనావత్ బీక్యానాయక్, గిరిజన సేవాసంఘం రాష్ట్ర నాయకులు హనుమా నాయక్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా గోర్‌బోలిని రాజ్యాంగంలో పొందుపర్చాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని లక్పతినాయక్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బంజారాల (గోర్ బోలి) బాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని తీర్మాణించడం మరువలేనిదన్నారు.గిరిజన, బంజారాల బాషను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటి డైరెక్టర్ నరేష్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు హీరాసింగ్ నాయక్, గిరిజన సంఘాల, స్థానిక నాయకులు రాజు నాయక్, అశోక్, యాదయ్య, లక్ష్మయ్య, రాజేందర్, ఇమ్రాన్, శేఖర్, శ్రీను, సక్రు, సత్యం, బీచ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– టిటిడిపి మాడ్గుల మాజీ అధ్యక్షులు గొర్రె శేఖర్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 28): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన ఈదురుగాలుల వర్షానికి మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులు పూర్తిగా నష్టపోయినట్లు తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాడ్గుల మాజీ అధ్యక్షులు గొర్రె శేఖర్ తెలిపారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి యాసంగిలో సాగుచేసిన మొక్కజొన్న పంట అకాల వర్షం మూలంగా కాపుదశకు చేరిన పంట పూర్తిగా నేలకొరిగి, కర్రలు విరిగి 90శాతం నష్టం వాటిల్లి అన్నదాతల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు మాడ్గుల మండల కేంద్రం శివారులో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను  శుక్రవారం స్థానికులతో కలిసి ఆయన పరిశీలించి రైతుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షానికి పంటలు నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు వెంటనే ప్రభుత్వానికి నివేదించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా అండేకార్ యాదిలాల్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చి 28) ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది అండే కార్ యాదిలాల్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శుక్రవారం కోర్టు ఆవరణలో సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా యాదిలాల్, ఉపాధ్య క్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుడ్డుఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శిగా విజయకుమార్, కోశాధికారిగా కొప్పు కృష్ణ, లైబ్రేరియన్ గా వస్పుల మల్లేష్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ సభ్యులు నియామక పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జగన్, మల్లేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, వెంకట్ గౌడ్, మల్లేష్, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్‌లో పనికావాలంటే పర్సెంటేజ్ ఇవ్వాలిందే...!

● పర్సంటేజీలకు అడ్డాగా మారిన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం ● పర్సంటేజీలు ఇస్తేనే ఎంబీ రికార్డు.. లేదంటూ ఫైల్ మూలకే.. ● వికారాబాద్‌లో కింది స్థాయి నుండి పెద్ద సారు వరకు చేతులు తడపాల్సిందే..! ● దీంతో గ్రామాలలో నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు




పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కార్యాలయం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 28): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులు చాలా చోట్ల మట్టి పాలు అవుతున్నాయి. ప్రభుత్వ నుండి వచ్చే నిధులు కొందరి కుక్కుర్తి అధికారుల వలన సగం నిధులు మధ్యలోనే ఆవిరి అవుతున్నాయి. మిగిలిన సగం నిధులతో గ్రామాలలో తూతూ మంత్రంగా పనులు చేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ తీరు జరగడం గమనార్హం. గ్రామాలలో జరిగే పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. కాని వికారాబాద్‌లో మాత్రం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కింది స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకు చేతులు తడిపితే తప్పా ఫైల్ ముందకు సాగదనే విషయం అందరికి తెలిసిందే. ఈ మధ్య కాలంలో గ్రామాలలో నిర్మించిన సీసీ రోడ్ల పరిస్థితి చూస్తే అధికారులు పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా వికారాబాద్‌మండల పరిధిలోని బురాన్‌పల్లి గ్రామంలో వేసి రోడ్డు నిదర్శనం. వేసిన నెల రోజులకే రోడ్డు పగుళ్లు రావడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురైనారు. ఇతరగ్రామాలలో కూడా నాసిరకంగా వేసి చేతులు దులుపుకోవడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తులున్నాయి. దీంతో ప్రజల నుండి కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. పర్సంటేజీలపై ఉన్నంత శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదని ప్రజలు మండిపడుతున్నారు.

★పెద్ద సారుకు పర్సంటేజ్ ఇవ్వాల్సిందే..!

వికారాబాద్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలోనే బహీరంగంగా పర్సంటేజ్‌లు తీసుకోవడం తీవ్ర విమర్శలు తావిస్తుంది. వికారాబాద్‌లో చిన్న స్థాయి నుండి పెద్ద సారు వరకు పర్సంటేజ్‌లు ఇవ్వాల్సిందే లేదంటే ఫైల్ ముందుకు సాగదు. దీంతో కాంట్రాక్టర్లు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తునారు. ముఖ్యంగా ఈ కార్యాలయంలో పెద్ద సారు వ్యవహరించే తీరు విమర్శలకు దారి తీస్తుంది. పనుల నాణ్యత ప్రమానాలు పాటించకున్నా అతనికి మాత్రం పర్సంటేజ్‌లు ఇస్తే చాలు పనులు నాసిరకంగా చేసినా ఫైల్ ముందుకు కదులుతుందనే విమర్శలు తనపై ఉన్నాయి. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లు రావాలంటే కనీసం 10 శాతం అధికారులకే ముట్ట చెప్పాలని పలువురు బహీరంగంగా చర్చించుకుంటున్నారు.

# పెద్దేముల్ తై బజార్, వాటర్ ఫీల్టర్ వేలంలో పంచాయతికి రూ.5 లక్షలు జమ

● పంచాయతి కార్యదర్శి లాలప్ప ● వాటర్ ఫీల్టర్‌ను రూ.3 లక్షల 5 వేల 500 లకు దక్కించుకున్న వెంకటయ్య ● తై బజార్‌కు లక్ష 90వేల 600లకు దక్కించుకున్న సాకలి రంగయ్య



పెద్దేముల్‌లో జరిగిన తై బజార్ వేలంలో పాల్గోని దక్కించుకున్న వారికి సన్మానం చేస్తున్న పంచాయతి అధికారులు, గ్రామ ప్రజలు.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 28): పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన వాటర్ ఫీల్టర్, తై బజార్ వేలం పాటల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. గ్రామ పంచాయతి ప్రత్యేకాధికారి ధీరణ్‌కుమార్ అధ్యక్షతన వేలం పాటను వేశారు. గత మూడేళ్ల నుండి వాటర్ ఫీల్టర్, తై బజార్‌కు ఇంత పోటి ఎప్పుడు జరుగలేదని, ఇంత ఆదాయం ఎప్పుడు సమకురలేదని గ్రామ ప్రజలు అంటున్నారు. దీంతో పంచాయతికి వేలంలో రూ.5లక్షలు జమ జరిగిందని పంచాయతి కార్యదర్శి లాలప్ప తెలియచేశారు.



వాటర్ ఫీల్టర్‌కు ఏడు మంది పోటి పడగా బోయిని వెంకటయ్య రూ.3 లక్షల 5 వేల 500లకు దక్కించుకున్నాడు. అదే తై బజార్‌కు ఐదుగురు పోటి పడగా సాకలి రంగయ్య రూ.లక్ష 90 వేల 600లకు దక్కించుకున్నట్లు పంచాయతి ప్రత్యేకాధికారి తెలియచేశారు. గ్రామ పంచాయతి నిర్ణయించిన ధరలకే తై బజార్, నీటి సరఫరా చేయాలని, ఏలాంటి పిర్యాదులు రాకుండా చుడాలని సూచించారు. గత ఏడాది తొమ్మిది నెలలకు వాటర్ ఫీల్టర్ రూ.లక్ష 40వేలు , తై బజార్ రూ.96వేలకు పలుకగా, ఈ ఏడాది గట్టి పోటితో గ్రామ పంచాయతికి పెద్ద ఎత్తున నిధులు జమకురాయని అధికారులు తెలియచేశారు. 20 లీటర్ల వాటర్‌ను రూ.10లకు వాటర్ ఫీల్టర్ వద్ద విక్రయాలు చేయాలని, అదే 20 లీటర్ల బాటల్‌ను మార్కెట్లో విక్రయాలు చేస్తే రూ.15లకు విక్రయాలు చేయాలన్నారు. తై బజారులో ఓ దుఖాణంకు రూ.27 వసుల్లు చేయాలని చెప్పారు. ఇంతకు మించి ఎక్కువ వసుల్లు చేస్తే పంచాయతి కార్యాలయంలో పిర్యాదు చేయాలని అధికారులు తెలియచేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

● మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 28):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కోసం అర్హులైన ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల నిరుద్యోగ యువతకు దరఖాస్తు చేసుకోవాల్సింది గా కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో సంవత్సర ఆదాయం లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రెండు లక్షలకు మించకుండా , 21 సంవత్సరాల వయసు నుంచి 60 సంవత్సరాల వయసు వరకు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, రేషన్ ఆదాయ ధ్రువీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదారు పాస్బుక్, దివ్యాంగులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ ఫోటో అందించాల్సి ఉంటుందని http://tgobmm-snew.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఏప్రిల్ 5వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అంతర్జాలంలో చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని డౌన్లోడ్ చేసుకొని అవసరమైన పత్రాలను జత చేసి వాటిని గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు.

# కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

కొడంగల్, మార్చి 28 (మేజర్‌న్యూస్): కాంగ్రెస్ హాయంలోనే గ్రామాలు, తండాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని రుద్రారం నుంచి ఉప్పర్‌పల్లి వరకు బీటీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, నాయకులు ఉప్పరి తుల్జప్ప, శ్రీను, శ్యామ్ ప్రసాద్, వెంకటప్ప, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, రాములు, ప్రకాశ్, రూమ్యానాయక్, ధర్మాపూర్ రాములు, మల్లికార్జున్, రాజు, పాండు, బస్వరాజ్, సాయిలు, దౌలప్ప తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు బిల్లులో ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలి

● కొడంగల్‌లో ముస్లిం సోదరుల నిరసన



కొడంగల్‌లో నిరసన తెలుపుతున్న ముస్లిం సోదరులు

కొడంగల్, మార్చి 28 (మేజర్ న్యూస్): వక్ఫ్ బోర్డు బిల్లులో కొత్త చట్టం కాకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు మైనారిటీ హక్కుల రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కొడంగల్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు బిల్లులో కొత్త చట్టం కాకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. భారత పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు బిల్లుపై చర్చలు జరుగుతున్నాయని, కొత్త చట్టం అమలు చేయకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించడం ద్వారా ముస్లిం సంఘాల ఆస్తి, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను రక్షించవచ్చుననే వాదన ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. కొత్త చట్టం అమలు చేయడం ద్వార ఏర్పడే అన్శితి, నష్టాలపై వివిధ సమాజ వర్గాలు తమ నిరసనను ప్రకటిస్తున్నప్పటికీ దీనిపై సమగ్ర, సమన్విత చర్చలు, నిర్ణయాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారని పేర్కొన్నారు.

# సర్వీస్ నెంబర్‌లు తెలియడానికే పోల్స్‌పై మీటర్ల నెంబర్‌లు : విద్యుత్ ఏఈ రఘువీర్



పెద్దేముల్‌లో విద్యుత్ స్థంబాలపై మీటర్ల నెంబర్‌లు వేస్తున్న విద్యుత్ అధికారులు.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 28): గ్రామాలల్లో ఉన్న విద్యుత్ మీటర్ల సర్వీస్ నెంబర్‌లు తెలియడానికే గ్రామాలల్లో ఉన్న విద్యుత్ పోల్స్‌ల పై మీటర్ల నెంబర్‌లు వేయటం జరుగుతుందని పెద్దేముల్ మండల విద్యుత్ ఏఈ రఘువీర్ తెలియచేశారు. పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో ఉన్న పోల్స్‌లపై మీటర్ల నెంబర్‌లు వేయడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారులు పలానా గ్రామంలో, పలానా సర్వీస్ నెంబర్ ఎక్కడ ఉందని అడగితే వెంటనే తెలియడానికి, గ్రామంలో పనిచేస్తున్న సిబ్బందికి కూడ పూర్తి సమాచారం ఉంటుందని ఏఈ తెలియచేశారు. పెద్దేముల్ గ్రామ పంచాయతిల్లో సుమారు 3వేల విద్యుత్ స్థంబాలు, 1400 మీటర్లు ఉన్నట్లు చెప్పారు. గ్రామంలో ఉన్న ప్రతి పోల్ పై విద్యుత్ మీటర్ నెంబర్ ఉంటుందన్నారు. ఏఈతో పాటు పెద్దేముల్ లైన్ మెన్ చెందు విద్యుత్ సిబ్బంది వీరప్ప తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

● కాంగ్రెస్ జిల్లా నాయకుడు చంద్ర భూపాల్ రావు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 28):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు చంద్ర భూపాల్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో రూ.5లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో రామ్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తుండని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫోద్దిన్, గ్రామ ఉపాధ్యక్షులు వేముల రాములు, సీనియర్ నాయకులు మహమూద్ అలీ, ఉప్పు శివకుమార్, అజ్మత్, వెంకటేష్, దాసరి అంజి, ముసలి అనంతయ్య, చాపల నర్సింలు, కటిక రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ లోని ఆస్తి పన్నుల్లో ప్రతి ఇంటికి మేలు జరగాలి

▶▶ ప్రజల కష్టాలు తొలగించాలని గత బి ఆర్ ఎస్‌కు నేటి కాంగ్రెస్ పార్టీలకు లేదు ▶▶ రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు కొనసాగును... ▶▶ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి








బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 28): మీర్పేట్ లోనున్న ప్రతి ఇంటికి మేలు జరగాలని, ప్రజల కష్టాలు తొలగించాల్సిన ఎమ్మెల్యే, ప్రజలను బాధ నుంచి విముక్తి కలిగించాలనే ఆలోచన అధికార పార్టీకి గానీ లేవని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మదేవి విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నూతన అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రెండో రోజు జరిగిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం పలికేందుకు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మ దేవి విచ్చేసి మద్దతు తెలిపి ఆమె మాట్లాడారు... ప్రజల కష్టాలు తీర్చాల్సిన ఎమ్మెల్యే, ప్రజలను పన్నుల నుండి విముక్తి చేయవలసిన ప్రభుత్వాలకు సోయ్ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పేద ప్రజలపై అధికంగా పెంచిన ఇంటి పన్నులను తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డి, పన్నులు తగ్గించడంలో చొరవ చూపడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే సబితా ప్రజల సొమ్మును కల్వకుంట్ల కుటుంబానికి, రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజల కష్టార్జితాన్ని సోనియాగాంధీ కుటుంబానికి కట్టేందుకు తరలిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేకు సోయ్ లేదని గతంలో ఉన్న ప్రభుత్వానికి సోయో లేదని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజల కష్టాలు తీర్చాలని అసలు ఆలోచించడం లేదని విమర్శించారు. మరో అధికార ప్రతినిధి గంగాపురం వెంకటరెడ్డి మాట్లాడుతూ... మీర్పేట్ మున్సిపాలిటీలో పెంచిన పన్నులు తగ్గించే వరకు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వానికి చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయాలని ఆ దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని అటు పాత బస్తీలో కానీ చంద్రాయణ గుట్టలో కానీ పన్నులు వసూలు చేసి మీ ప్రతాపం చూపించాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్లు, వివిధ కాలనీలకు చెందిన కాలనీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాట్లాడుతూ... మీర్పేట్లో పన్నుల భారం తగ్గించే దాకా తమ పార్టీ విక్రమించబోదని రోజుకో విధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. శనివారం నాడు మూడో రోజున రిలే నిరాహార దీక్ష కు బిజెపి ముఖ్య నేతలు పలువురు నాయకులు కాలనీవాసులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనటానికి కాలనీవాసులకు నూతన అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, సబిత రాజశేఖర్ రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, జమున కృష్ణారెడ్డి, మోడల్ బాలకృష్ణ, భీమరాజ్, కె.గౌరీ శంకర్, జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కే విజయలక్ష్మి రాజు ముత్రాజ్, పార్టీ నాయకులు సోమేశ్వర్, గాజుల మధు,సూల ప్రభాకర్, చింతల రాఘవేందర్, శ్రీనివాస్ నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొరని రవీందర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )బుద్వేల్ మజీద్ లో బి ఆర్ ఎస్ నాయకుడు కొరని రవీందర్ ఏర్పాటు చేసిన ఇఫ్తర్ విందులో పాలుగోన్నా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పాలుగోన్నారు ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో పండగను చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ పోరెడ్డి ధర్మారెడ్డి కోలన్ సుభాష్ రెడ్డి జైప్రకాష్ పోయిల జీవనదాస్ కే శ్రీనివాస్ గౌడ్ రమేష్ ముదిరాజ్ పుంజల సాయి గౌడ్ దేవదాస్ మజీద్ కమిటీ మెంబెర్ నయీమ్ మజీద్ శంశీర్ సాదిక్ తదితరులు పాలుగోన్నారు

# పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి రంగస్వామి




కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 28 ): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి శుక్రవారం తనిఖీ చేశారు. కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎప్పుడైన 100 కాల్ వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని తెలిపారు. షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య, ఎస్ఐ రవీందర్ నాయక్ విధుల పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ బాలస్వామి, హెడ్ కనిస్టేబల్ శ్రీనివాస్, మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 28 )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులమత బేధకారతమ్యాలు లేకుండా మహిళల పాలిట వరంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మొయినాబాద్ తాసిల్దార్ గౌతమ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో మొదలుకొని పల్లెటూరు వరకు కుల మత భేదం లేకుండా ప్రజా సంక్షేమమే గేయంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అన్నారు ముఖ్యంగా మహిళలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ వంటి చెక్కులు నేరుగా లబ్ధిదారులకు చెందుతున్నాయి అన్నారు మొయినాబాద్ మండలంలో 64,7.424 /రూపాయలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు కాగా మండలంలో అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రిలో ఖర్చు కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 14,27,500 / రూపాయలు అందించడం జరిగిందన్నారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో సుమారుగా అన్ని నెరవేరుస్తూనే ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఎంపీడీవో సంధ్య డిప్యూటీ తాసిల్దార్ వినోద్ ఆర్ఐ రవీందర్ టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ మాజీ సర్పంచ్ నవీన్ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి బట్టు మల్లేష్ పిఏసిఎస్సి చైర్మన్ చంద్ర రెడ్డి మహేందర్ ముదిరాజ్ సాకల గూడెం రాజు బాబురావు తోల్కట్ట జాన్ కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ కుమార్ ముదిరాజ్ పుట్టిన రోజు



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 28): మనికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివకుమార్ ముదిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదానం, మంచినీరు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంఘం శ్రీకాంత్, యాలల కిరణ్, షేక్ ఆరిఫ్ మహమ్మద్, రేఖ, సుమనళిని, చిలుకూరి బాలాజీ, తిరుపతి, ఉసేన్, గోపి సాగర్, చింటూ, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం కలిగి ఉండాలి

★ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ ★ 21 విద్యార్థులకు స్కూల్ యూనీఫాం అందించిన పీడీ అబ్దుల్లా



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 28): సమాజంలో ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ అన్నారు. మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్లా నిరుపేద విద్యార్థులకు 21 జతల స్కూల్ యూనీఫాం దుస్తులను ఉపాధ్యాయురాలు గ్లోరీ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా అబ్దుల్లాను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో శాంత కుమారి, శ్రీవాణి, కరుణాకర్,కౌసల్య, జూనియర్ అసిస్టెంట్ సర్వర్, శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెల్సన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చి 28 ) : షాబాద్ మండల కేంద్రంలోని వెల్సున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఫౌండేషన్ సహకారం తో షాబాద్ మండలం, హైతాబాద్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు జిల్లా స్థాయిలో క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెల్సున్ ఫౌండేషన్ సిహెచ్ సార్ హెడ్ కే సురేఖ ప్రారంభించారు. కార్యక్రమములో జడ్పీహెచ్ఎస్ హైతాబాద్ హెచ్ఎం. వసంత విద్యార్థుల కు మంచి సందేశం ఇచ్చి సురేఖ తో కలిసి గెలిచిన తిమ్మారెడ్డి గూడ విద్యార్థులకు మొదటి మరియు ఉరెళ్ల విద్యార్థులకు ద్వితీయ బహుమతి ఇచ్చారు. కార్యక్రమం లో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, విద్యార్థులు, అని వెల్సున్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సైబేజ్ ఆశ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**● సైబేజ్ కంపెనీ సి.ఎస్.ఆర్ హెడ్ రీతు నతని**

పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 28)ః దత్త గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ సి.ఎస్.ఆర్ హెడ్ రీతు నతని అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమనుగుర్తి గ్రామంలో స్థానికులతో కలిసి అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలి లోని సైబేజ్ సాఫ్ట్వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఆశ ప్రోగ్రాం ద్వారా తమ దత్తత గ్రామం అయినా సోమన్గుర్తి 7 లక్షలతో 300 మీ. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేసామన్నారు 8.75లక్షలతో 200 మీ. సి.సి రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా సైబెజ్ కంపెనీ సి.ఎస్.ఆర్ హెడ్ రీతు నతని శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలో 3.77 లక్షలతో టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారికి కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాన్ని సందర్శించి గ్రామంలో సైబెజ్ కంపనీ వారు చేసిన పలు రకాల పనులను పరిశీలించారు. గ్రామానికి కావాల్సిన వసతులు సైబెజ్ కంపెనీ ద్వారా కల్పిస్తామని తెలిపారు. సక్రమంగా వినియోగించుకొని గ్రామ అభివృద్ధిలో తోడ్పాటుకావాలని కోరారు. కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.



భవిష్యత్లో రైతులకి కావాల్సిన సహాయం అందిస్తాం అన్నారు రైతు సంగాలతోనే రైతులకి మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబెజ్ కంపనీ మేనేజర్ ప్రశాంత్ మహాముని, సీనియర్ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ సాగర్, విద్యాసాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు సంధ్య భాస్కర్ రెడ్డి, బుచ్చన్న మాజీ ఉపసర్పంచ్ దశరథ్, సీనియర్ నాయకులు రఘురాం రెడ్డి, నారాయణరెడ్డి, సీతారామరెడ్డి, వెంకటయ్య, చిన్న నారాయణ, కురుమ వెంకటేష్, మహేష్ రెడ్డి, జంగయ్య, అనంతయ్య, పంచయత్ సెక్రటరీ యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**● డిఎండబ్ల్యూఓ హనుమంతరావు**

వికారాబాద్, మేజర్న్యూస్ (మార్చి 28)ః రాజీవ్ యువ వికాస పథకము ద్వార స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వార మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు పారశిల కొరకు అర్హులైన అభ్యర్థులు ఓబిఎంఎంఎస్ పోర్టల్ https://tgobmms new.cgg.gov.in ద్వారా ఏప్రిల్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అర్హతలు: వ్యవసాయ పథకాలకు 21-55 సంవత్సరాలు (జూలై 1నాటికి), వ్యవసాయ మరియు సంబంధిత రంగాలకు: 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 మించకుండ ఉండాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధ్రువికరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు.రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా వ్యవసాయ పథకాలకు పథకాలకు పట్టాదార్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు.



దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25 శాతం, అదేవిధంగా ఒంటరి మరియు వితంతువులు, వికలాంగులు కనీసం 5 శాతం అర్హులని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగం చేసిన వారి కుటుంబాలు, స్వయం ఉపాధిక లో నైపుణ్యం ఉన్నవారు ఓబిఎంఎంఎస్ పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నకు సమర్పించాలని అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు. ఒక కుటుంబానికి/రేషన్ కార్డు కి చెంది గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వము నుండి లబ్ది (సబ్సిడీ) పొందిన వారు అనర్హులని ఆయన తెలిపారు.ఆర్థికంగా సాధ్యమయ్యే స్వయం ఉపాధి కార్యకలాపాన్ని ఎంపిక చేసుకోవాలి డిఎండబ్ల్యుఓ హన్మంతరావు తెలిపారు.

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**● యూత్ కాంగ్రెస్ మండల ఆధ్యక్షులు సురేందర్**

పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 28)ః మంత్రివర్గ విస్తరణలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి స్థానం కల్పించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యం ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు పరితపించే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మంత్రి పదవి వరిస్తే వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడు అని కొనియాడారు. మంత్రి అయితే ప్రాజెక్టులు వస్తాయని తాగునీరు సాగునీరు సమస్య తీరుతుందని తెలిపారు. పేదలకు అండగా ఉంటూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చొరవ చూపుతున్నారని అన్నారు. కరోనా కష్టకాలంలోనూ పార్టీ కనుమరుగైన సమయంలోను గత పది పదిహేను సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించి రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. గ్రామాలలో పార్టీ బలహీన



పడుతున్న సమయంలో ఊరూరా తిరిగి పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేశారని గుర్తు చేశారు. పార్టీ ఏ కార్యక్రమాలకు పిలుపునిచ్చిన చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్య పరుస్తూ వారికి అండగా నిలుస్తూ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి ప్రణాళిక సంక్షేమం విజన్ తో పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ ప్రాంతం విద్య వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కచ్చితంగా మంత్రి పదవి దక్కాలని ఆశాభావం వ్యక్తం చేశారు టెక్నాలజీ విజన్ ఉన్న వ్యక్తి ఆయన కృషితో ఈ ప్రాంతానికి నేవీ రాడార్ రావడం జరిగిందని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలన్న అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోవాలన్నా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఈ మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కుతుందని చాలామంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ముస్లిం సోదరుల అతి పవిత్ర మాసం రంజాన్ మాసం

**● రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందు**

**● ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మడుగు శేఖర్ ముదిరాజ్**

చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 28)ః ముస్లిం సోదరుల సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన అతి పెద్దదైన పండుగ రంజాన్ పండుగ రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లింలందరూ 30 రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తారనీ మడుగు శేఖర్ ముదిరాజ్ అన్నారు.ఉపవాస దీక్షలో ఉన్నవారికి దీక్ష అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తే ఎంతో కొంత పుణ్యం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు. అలాగే మండల పరిధిలోని కన్మాన్ కాల్వ గ్రామంలో ముస్లిం సోదరులకు మడుగు శేఖర్ ముదిరాజ్ ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఈరోజటి ఉపవాస దీక్షను ముస్లిం సోదరులతో పూర్తి కావించారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొనడం పుణ్య కార్యమేనని, ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం భగవత్ కార్యంలో ఒక చిన్న భాగవేనని, ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన అనంతరం రంజాన్ పండుగను



శుభప్రదంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుంచి ప్రజలకు సన్న బియ్యం

**● మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 28)ః రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ఉగాది నుంచి సన్న బియ్యం అందిస్తుందని మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే బియ్యంతో పాటు ఇతర నిత్యవసర వస్తువులను సైతం చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డులు అందిస్తుందని తెలిపారు.

# ఉపకార వేతన దరఖాస్తు గడువు పొడిగింపు

**● షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి మల్లేశం**



వికారాబాద్జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మార్చి 28)ః పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం ద్వారా అర్హులైన ఎస్సి, ఎస్ టి, బి.సి, మరియు మైనారిటీ విద్యార్థిని విద్యార్థుల భోదన రుసుము ఉపకార వేతనాల కోసం దరఖాస్తు గడువును మార్చ్ 31 నుండి మే 31 వరకు పొడగించడం జరిగిందని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో 2024-25 సంవత్సరంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖలో 2447 విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా కేవలం 1654 మంది విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంక 823 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నది మరియు వివిధ రకాల వృతిపరమైన కోర్సుల ప్రవేశములు ఇంకను జరుగుతున్నవి. అలాగే ప్రవేశము పొందిన విద్యార్థుల యొక్క వివరములు కూడ సంబంధిత యునివర్సిటీల వారు సమర్పించవలసి యున్నది. కావున ఇప్పటి వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోని వారిని కళాశాల యాజమాన్యాలు మే 31 వరకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎప్రిల్ 1 నుండి సన్న బియ్యం పంపిణీ చేయాలి

**● జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మార్చి 28)ః ఎప్రిల్ 1 తేదీ నుండి లబ్దిదారులకు సన్ని బియ్యం పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. శుక్రవారం తన చాంబారులో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాల లో తేదీ ఎప్రిల్ 01 నుంచి రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పంపి నీ దారులకు సన్న బియ్యం మాత్రమే ఇవ్వాలన్నారు. ఒకవేళ సన్న బియ్యంకు బదులుగా దొడ్డు బియ్యం ఇచ్చినట్లయితే సంబంధిత డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమమును జయప్రదం చేయాల్సిందిగా రేషన్ షాప్ డీలర్స్కి జిల్లా యంత్రాంగమునకు తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 588 రేషన్ షాపులకు సన్న బియ్యం పంపించడం జరిగిందన్నారు.

# గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యం

**● చాకల్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్**



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 28)ః చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాని ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిని అభివృద్ధి చేయడమే గ్రామ ప్రథమ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచు వెంకటయ్య,కావలి చెన్నయ్య, కొల్లి చెన్నయ్య, రవి, కృష్ణయ్య, నర్సింలు ,శ్రీనివాసులు, చాకలి అంజయ్య, లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొడంగల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

## సీఎం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





కొడంగల్, మార్చి 28 (మేజర్ న్యూస్): కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం కొడంగల్‌లో శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి 45వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు, ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శానిటేషన్‌తో పాటు బారికేడ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో ఇఫ్తార్ విందుకు ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు శ్రీధర్‌రెడ్డి, శశాంక్ మిశ్రా, విద్యుత్ శాఖ ఏడీ అర్జున్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు నయీమ్, న్యాయవాది సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సి.బాల్‌రాజ్, ఎండీ.ముస్తాక్, తౌఫీక్, సాయిరెడ్డి, అశ్వాఖ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

## లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీచెక్కుల పంపిణీ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి28 ) : తెలంగాణ ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ క్యాంపు కార్యాలయం ఆవరణలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, సిఎమ్ రిలిఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... నిరుపేద ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఆసరాగా నిలుస్తారని అన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు కావలసిన అవసరాలను సమకూరుస్తూ ముందుకు సాగుతుందని వివరించారు. ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సిఎమ్‌రిలిపండ్ కొండంత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. కొందుర్గు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. 53 మంది లబ్దిదారులకు ఒక్కో మహిళకు రూ. 1లక్ష 116 లు చొప్పున మొత్తం రూ. 53,06, 148 లు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి,యాదయ్య, రాములు, మల్లేష్, మంత్రి మల్లేష్, పహల్వాన్, కాంగ్రెస్ నేతలు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇజ్రాయేల్ కుటుంబాన్ని పరామర్శించిన సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం మేజర్ న్యూస్ (మార్చి 28) : ఇటివల నగరం లో హత్యకు గూరైన న్యాయవాధి ఎర్రబాపు ఇజ్రాయేల్ కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పరామర్శించారు. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో ఇజ్రాయేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, హత్య చేసిన నింధితున్ని కఠీనంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మగల్ల చంద్రయ్య, పాండు యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, కటికెల శ్రీహరి, గంట వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 28) : రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలానికి చెందిన 81మంది లబ్దిదారులకు మంజూరైన రూ.81లక్షల9వేల396 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 62మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.29లక్షల79వేల చెక్కులను శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదన్నారు. పేదింటి పెళ్లిలకు ఎంతగానో తోడ్పాటునందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, ముడిమ్యాల సొసైటీ వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, డైరెక్టర్లు జనార్దన్, మల్లేష్, మాజీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, నాయకులు జనార్దన్, రాంచెంద్రయ్యగౌడ్, నరేందర్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసమే జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 28):పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసమే జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫెరెన్స్ హాల్ నందు కో-ఆపరేటివ్ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పోలీస్ అధికారులు, మరియు ఇతర అధికారులు హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా, కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా గత సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలు, అందించిన సేవలు, మరియు భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....., పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. పోలీస్ సిబ్బందికి అకాల మరణం, ప్రమాదాలు, లేదా ఇతర అత్యవసర సందర్భాలలో కో-ఆపరేటివ్ సొసైటీ నుండి ఆర్థిక సహాయం అందించబడుతుందని వివరించారు. అలాగే, సిబ్బంది రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక సహాయం, పిల్లల విద్యా సహాయం, వైద్య సేవలు, మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కాగా, సొసైటీ బాడీ మెంబర్స్ భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలు, కొత్త ప్రణాళికలు, మరియు అమలు విధానాలపై ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.ఇట్టి సమావేశం ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరం ఆడిట్ ఆమోదించడం జరిగింది అని,పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ టివి హనుమంత్ రావు,ఏఓ జోతిర్మని,ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ టి.అశోక్, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు-జైభీమ్-జై సంవిధాన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలి

## ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 28): జాతీయ కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు-జైభీమ్-జై సంవిధాన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కోరారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ ఆదేశంతో ఘట్‌కేసర్‌లోని నారాయణ మినీ ఫంక్షన్ హాలులో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ అధ్యక్షతన జై బాపు-జైభీమ్-జై సంవిధాన్ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ జై బాపు-జైభీమ్-జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, ఆదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తున్న తీరును, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా, మండల, మున్సిపల్ నాయకులు, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అన్ని రంగాల్లో వృద్ధి

● **2025–26** వార్షిక బడ్జెట్‌పై సమీక్ష సమావేశం

● పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 28)ః ఈ 5 ఏండ్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎంతో అభివృద్ధి సాధించిందని పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి 2025–26 వార్షిక బడ్జెట్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025–26 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌పై సమీక్ష చేసినట్లు వెల్లడించారు. 2020– 21 ఆర్థిక సంవత్సరంలో ఏడు కోట్ల రుణాలు ఇస్తే ఈ ఐదు సంవత్సరాలలో 14.53 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎల్టిలోన్లు 15.41 కోట్లు,గోల్డ్ లోన్లు 10.44 కోట్లు ఇచ్చామన్నారు. ఈ ఐదేళ్లలో సొసైటీకి 3.77 కోట్ల ఆదాయం వచ్చిందని సూచించారు. గతంలో తమ ఇచ్చిన హామీ లో భాగంగా నాలుగు గోదాములను పూర్తి చేశామన్నారు. పరిపాలన సౌలభ్యం కొరకు అంగడిచిట్టంపల్లి గ్రామాన్ని ఒక సొసైటీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు మేలు చేకూరే విధంగా డిసిసిబి బ్యాంకును మండల పరిధిలోని మన్నెగూడ సెంటర్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. తమ కాలంలో పిఎస్సిఎస్ ద్వారా రైతులకు అన్ని రకాల మేలు జరిగిందని అన్నారు. రైతులు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి మార్గం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఖాజా పాషా, సొసైటీ వైస్ చైర్మన్ వీరయ్య గౌడ్, డైరెక్టర్లు చెన్నయ్య గౌడ్, ముక్కంటి సురేష్ ,జైపాల్ రెడ్డి, శ్రీశైలం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో సహకార సంఘం సర్వసభ సమావేశం

● రెండు కోట్ల ఎల్టి లోన్స్ పెండింగ్లో ఉన్నాయి

● త్వరలో పెట్రోల్ బంక్ గోదాం ప్రారంభోత్సవం



బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 28)ః నవద్గీ వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం నాడు చైర్మన్ వెంకట్రాంరెడ్డి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదవి కాలాన్ని ఆరు నెలలు గీస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరి ఆరు నెలలు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని సంఘం సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఐదు సంవత్సరాలలో ఎరువులు విత్తనాలు ధాన్యం కొనుగోలు అమ్ముటకు వచ్చినటువంటి లావాదేవీలపై సమక్ష నిర్వహించినట్టు వారు తెలిపారు. గత సంవత్సర కాలంలో తీసుకునే ఎల్టి లోన్లు దాదాపు రెండు కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్టు వారు తెలిపారు రైతులు వాటిని కట్టినట్లయితే వెంటనే మళ్ళీ అవసరమైన నిధులు సమకూర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్డు త్వరలో ప్రారంభించబోతున్నాం దాదాపు 1000 మెట్రిక్ టన్నుల గోదాం ప్రారంభం కావడం విశేషం అంతేకాకుండా జిల్లా కలెక్టర్ వచ్చిన వెంటనే సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం కూడా త్వరలోనే జరిపిస్తామని వారు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదన ప్రకారంగా కొత్తగా పి ఎస్ సి ఎస్ సి ఏర్పాటు కోసం సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్టు వారు చెప్పారు . నిర్మాణం కోసం కాసింపూర్ దగ్గర పాత భవనం నిర్మాణం స్థలం కూడా ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఒక రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిచ్చప్ప అనే రైతు లక్ష 89 వేల రుణం కట్టలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో తన చెరువుతో సొంత నిధులతో ఒక్క లక్ష 89 వేల రుణం కట్టి రైతుకు ఆదుకున్నాడని సభ్యులు ఎమ్మెల్యేని కోని ఆడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటరామిరెడ్డి సీఈవో బందప్ప, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డైరెక్టర్ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌతం, గోపాల్, గోపాల్ రెడ్డి, అమ్మిరెడ్డి, సిబ్బంది ఫారూఖ్ మాజీ సీఈవో వెంకటయ్య, తుకారం,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించి

# ఏప్రిల్ 30 వరకు పొడిగించాలి

● కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 28)ః మండలం రాజీవ్ యువ వికస్ పథకంలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించి,ఏప్రిల్ 30 వరకు పొడగించాలని యాలాల మండల తహసీల్దార్ కేవీపీస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కొద్ది రోజులు మాత్రమే ఉంది.అదేవిధంగా ఉగాది సెలవులు, రంజాన్ సెలవులు రావడం వలన, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా,క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్స్ ఆలస్యం అవుతున్నాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి సమస్యను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ నెల చివరినాటికి పొడిగించాలని, కేవీపీస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారుకాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూత నందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆనెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు చాలా మంది నిరాశ తో వెనుతిరుగుతున్నారు. కావున వెంటనే ప్రభుత్వం రేషన్ కార్డు లేకపోయినా అప్లికేషన్ పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. అందువల్ల ఎస్సీ ఎస్టీ బీసీ,మైనార్టీ,ఓబీసీ యువతి యువకులకు మేలు జరుగుతుందని అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ నాయకులు కొప్పుల నర్సిములు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు మెట్లి కృష్ణ,బీఎస్పీ తాండూర్ ఉపాధ్యక్షులు,క్రిష్ణయ్య గౌడ్,లబ్ధిదారులు, యువకులు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవీ ఇవ్వాలి

**ఆర్.నాగప్ప, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి**



కొడంగల్, మార్చి 28 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టే మంత్రివర్గ విస్తరణలో బీసీ నేత, ప్రభుత్వ వీప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవీ ఇవ్వాలని కురుమ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవీ ఇచ్చి కురుమలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మల్లప్ప, గోపాల్, రాంచందర్, నర్సిములు, భాస్కర్ ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి

# అర్హులు ధరఖాస్తు చేసుకోవాలి

● బేడ బుడగ జంగం అధ్యక్షులు వానరాశి భీమయ్య



చౌడాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 28)ః రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకోవాలని చౌడాపూర్ మండల బేడ బుడగ జంగం అధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వానరాశి భీమయ్య ఓ ప్రకటనలో కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీలకి చెందిన వారై ఉండాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు వయస్సు 21 నుండి 55 సంవత్సరాల వారు అర్హులని,అలాగే వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల లోపు వారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయము రూ.1 లక్షా 50 వేయిలలోపు వుండవలేనని అన్నారు. ఈ రాజీవ్ యువ వికాసం పథకం క్రింద అర్హులైన వారు మీ సేవా కేంద్రంలో వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోని రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారు ఒరిజినల్ ధరఖాస్తును ఎంపీడీవోలో లబ్ధిదారులు సమర్పించాలని అన్నారు.

## దళితులపైన పెట్టిన అక్రమ కేసులను తొలగించాలి

**తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం రాష్ట్ర కార్యదర్శి పి,రామన్న మాదిగ**



**సమావేశంలో మాట్లాడుతున్న రామన్న మాదిగ**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 28): దళితుల పైన పైట్టిన అక్రమ కేసులను తొలగించాలనీ దళిత పోరం రాష్ట్ర కార్యదర్శి పి,రామన్న మాదిగ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ భూములలో దళిత, బహుజనులకే పౌర హక్కు ఉందని ప్రభుత్వ అధికారులు దళితులపైన అక్రమ కేసులు పెట్టడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నా రు. ప్రభుత్వ భూములు అక్రమార్కులైన భూ కబ్జాదారులు చేరలో ఉన్నాయి వాటిని కాపాడాలని ప్రభుత్వ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించి పేదలకు న్యాయం జరగాలని ఈ ప్రాంతాన్ని ప్రభుత్వ భూములను ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులకే ఉంది కానీ ప్రభుత్వ భూముల్లో ఎప్పటినుండో పౌర హక్ కల్పించిన రైతులపైనే కేసులు పెట్టడం ఏమిటని రామన్న ప్రశ్నించారు. ఈ ప్రాంత పాలకులు దళిత ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారు అని ఆయన అన్నారు. కుల్కచర్ల లో శివ్వని వారి కుటుంబానికి జరిగిన అన్యాయం దళిత సంఘాలు బహుజనులు అన్ని పార్టీల నాయకులు ఖండించాలని ఆయన అన్నారు. పరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలవైపు నడుస్తామని మాటలతో చెబుతూ దళితుల పైన అక్రమ కేసులు పెడుతున్నారు. ఈ కేసులు విరమించుకోకపోతే భారీ ఎత్తున కుల్కచర్ల గ్రామంలో అన్ని వర్గాల వారితో సమావేశం ఏర్పాటు చేసి న్యాయ పోరాటానికి పిలుపునిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

## వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో రంజాన్ విందు

● విఠల్ నాయక్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు



**రంజాన్ విందు దృశ్యం**

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 28)ః తాండూరు పట్టణంలోని వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం నాడు రాత్రి ముస్లిం సోదరుల కోసం రంజాన్ విందు ఏర్పాటు చేశారు.ఆ ఆసుపత్రి యజమాని ఐన మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విఠల్ నాయక్ ఆధ్వర్యంలో ఈ విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకు ముస్లిం సోదరుల తోపాటు పలువురు హాజరైనారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు డా.చందర్ నాయక్,రాజు తోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విష ఆహారం తిని ఇద్దరు కొడుకులు కూతురు మృతి చికిత్స పొందుతున్న తల్లి రజిత

- వివరాలు సేకరించిన సంగారెడ్డి ఎస్పీ పరితోష్
- సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్‌లోని రాఘవేంద్ర కాలనీలో ఘటన
- మృతులు రంగారెడ్డి జిల్లా మెదక్ పల్లి నివాసులు
- జీవనోపాధికై వెళ్ళి అక్కడే నివాసం



తలకొండపల్లి మేజర్‌న్యూస్ (మార్చి 28) : విష ఆహారం తిని ముగ్గురు పిల్లల మృతి, తల్లి ఆసుపత్రులో చికిత్స పొందుతున్న సంఘటన సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన అవురిచింతల చెన్నయ్య కుటుంబం బతుకుదెరువు కోసం గత 20 సంవత్సరాలుగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పరిధిలోని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. అవురిచింతల చెన్నయ్య వాటర్ ట్యాంక్ డ్రైవర్‌గా పని చేస్తుండగా, భార్య అవూరి చింతల రజిత ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ తాను ఉన్న ఇంట్లో ట్యూషన్ నిర్వహించేది. గురువారం రాత్రి ఎప్పటిలాగే కలిసున్న భార్యాభర్తలు పిల్లలందరూ కలిసి రాత్రి తొమ్మిది గంటల సమయంలో భోజనం చేశారు. అనంతరం తాను పనిచేస్తున్న పనుల నిమిత్తం చెన్నయ్య చందానగర్ సమీపంలోకి వాటర్ ట్యాంకర్ తో వెళ్ళాడు. తిరిగి రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి ఎప్పటిలాగే నిద్రించారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో చెన్నయ్య భార్య అవురిచింతల రజిత కడుపుల నొప్పితో బాధపడుతూ అరిచింది. బార్య అరుపులతో భర్త చెన్నయ్య లేచి చూడగా తన ఇద్దరు కుమారులు సాయి కృష్ణ,(12), గౌతం (8), కూతురు మధుప్రియ(10)లు అప్పటికే విగత జీవులై మృతి చెందారు. దీంతో కంగారు పడిన చెన్నయ్య చుట్టుపక్కల వారికి సమాచారం అందించి తన భార్యను బతికించుకోవాలని ఆరాటంతో ప్రైవేట్ వాహనంలో పటాన్చెరులోని ప్రైవేట్ ఆసుపత్రి తరలించి చికిత్స నిర్వహించారు.

శుక్రవారం ఉదయం సంఘటన స్థలాన్ని సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పరిశీలించి పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అవురిచింతల రజితను వివరాలు సేకరించగా రాత్రి మేము పెరుగన్నం తిన్నామని, భర్త చెన్నయ్య పెరుగన్నం తినకుండా పప్పన్నం తిన్నాడని తెలిపింది. భర్త చెన్నయ్యను సైతం వివరాలు సేకరించి అనుమానిత కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు జరపనున్నట్లు సంగారెడ్డి ఎస్పీ పరితోష్ తెలిపారు. రంగారెడ్డి నివాసులు సంగారెడ్డిలో జిల్లా పరిధిలోని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో గల రాఘవేంద్రకాలనీలో మృతి చెందిన ముగ్గురు పిల్లలు వారి స్వగ్రామం తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి గ్రామము అవురిచింతల రామయ్య, మైసమ్మకు, ఆరుగురు కుమారులు ఒక కూతురు కాగా మూడవ కుమారుడు అవురిచింతల చెన్నయ్య పదవ తరగతి వరకు తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లిలో చదివాడు. చదువు అనంతరం హైదరాబాదులోని పటాన్చెరువు చేరుకొని వాటర్‌ట్యాంకర్ నడిపేవాడు. ఆయనతోపాటు అతని తమ్ముడు అవురిచింతల కేశవులు సైతం అక్కడే వాటర్ ట్యాంకు నడిపేవారు. అవురిచింతల చెన్నయ్యకు సుమారు గత 17 సంవత్సరాల క్రితం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగమణిని పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. నాగమణి పురిటి నొప్పులతో ఆసుపత్రిలో చేరి మృతి చెందడం తో మళ్లీ గత 12 సంవత్సరాల క్రితం చింతపల్లి మండలంలోని మధురాపురం గ్రామానికి చెందిన రజితను రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు కూతురు గాక కుటుంబం సాపిగానే సాగుతున్న సమయంలో గురువారం రాత్రి ముగ్గురు పిల్లలు మృతి చెందడంతో భర్త చెన్నయ్య, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తీవ్ర విషాదానికి గురయ్యారు.నా కూతురుతో తరచూ గొడవ పడేవాడని, రజిత తల్లిదండ్రులు మాత్రం తమ అల్లుడు తమ కూతురుతో గొడవ పడుతుండేవాడని ఏమైందో తెలియదని ముగ్గురు పిల్లలు మృతి చెందారని విషయం తెలియగానే వచ్చినట్లు వారు విచారం వ్యక్తం చేశారు. అవురిచింతల రజితనే పెరుగులో విషం కలిపి చిన్నారులకు భోజనం పెట్టి, తాను కూడా భోజనాన్ని తిన్నట్లు ఆమెపై పోలీసులు, కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా ముగ్గురు పిల్లలు మృతి చెందడంతో సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# నిధులు మంజూరు చేయండి

★ ఎమ్మెల్యేను కలిసి విన్నవించిన మంచాల ముస్లిం పెద్దలు

★ సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 28) : మంచాల గ్రామంలో ముస్లింలకు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆ గ్రామ మాజీ ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విన్నవించారు. సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రేమాకర్ రెడ్డి, గ్రామశాఖ అద్యక్షుడు రావుల శ్రీనివాస్, నాయకులు హరికిషన్ రెడ్డి, రాములు, జంగయ్య, పందుల లింగం గౌడ్ , పలువురు ముస్లిం పెద్దలు ఉన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

★ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన బిజేపీ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 28) : మండలంలోని అర్హులైన ప్రతి రైతుకు రూ. 2లక్షల రుణమాఫీ వెంటనే వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ బిజేపీ మండల అద్యక్షుడు నూకం రాజు ఆధ్వర్యంలో బిజేపీ నాయకులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ మేరకు శుక్రవారం ఆరుట్లలో మినీ కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని బిజేపీ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నూకం రాజు మాట్లాడుతూ.. నూతనంగా భూమి కొనుగోలు చేసి, పట్టా పాస్ బుక్ పొందిన రైతులకు, వారసత్వంగా భూమి పొందిన రైతులకు పంటా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మంద మోహన్ రెడ్డి, నాయకులు వెదిరే రవి రెడ్డి, చన రవి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నేడు బీజేఎంసీలో అంచనా బడ్జెట్ సమావేశం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర వెల్లడించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ అధ్యక్షతన 2025-2026 అంచనా బడ్జెట్ సమావేశం ఉండనుందని తెలిపారు.

## కమ్మగూడ సర్వే నెంబర్ 240, 241, 242లో విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేస్తాం : అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి

-తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ లో కూల్చివేసిన స్థలాలను పరిశీలించిన అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో

- తమకు న్యాయం చేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 28) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ శివాజీ నగర్ ఫేజ్-1,పేజ్ 2, అన్నపూర్ణ కాలనీ, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర కాలనీ సర్వేనెంబర్ 240, 241, 242లో ప్లాట్ల ప్రహరీ గోడలను కూల్చివేసిన ప్రాంతాన్ని శుక్రవారం కాలనీవాసుల ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్మెట్ మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఆర్ ఐ నిజాముద్దీన్, మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్యలు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం కాలనీవాసులు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 1984 లో సర్వేనెంబర్ 240, 241, 242లో గ్రామపంచాయతీ లేఅవుట్లు చేశారని, అప్పటినుంచి ఆయా వెంచర్లలో అనేకమంది ప్లాట్లను కొనుగోలు చేసినట్లు కాలనీవాసులు తెలుపుతున్నారని, ప్లాట్లు కొన్నవారు మున్సిపల్ అనుమతులతో ఇండ్లను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు.సర్వే నెంబర్ 240లో గుండా రాజమ్మ పేరు మీద పది ఎకరాల 9 గుంటల భూమి పై కోర్టు డిక్రి ఇచ్చిందని సదరు వ్యక్తులు చెప్తున్నారని, ఈ స్థలంలో కోర్టు కేసులో ఉండడంతో లా అండ్ ఆర్డర్ విషయమై ఎవరు ఎలాంటి కార్యకలాపాలు చేయవద్దని అన్నారు.ఈ స్థలానికి సంబంధించిన పత్రాలను పూర్తిగా సేకరించి పరిశీలిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తమ కాలనీకి వచ్చి స్థలం తమదంటూ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి ప్రహరీలను కూల్చివేసి కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.శివాజీ నగర్ ఫేజ్-1, 2, అన్నపూర్ణ కాలనీ, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర కాలనీలలో దాదాపు 200 నుంచి 300 మంది ఇండ్లు నిర్మించుకున్నామని, ఇప్పుడు కొంతమంది వచ్చి స్థలం తమదంటూ వందలాదిగా వచ్చి బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బాలాపూర్ మండలంలో రుణమాఫీ అందరికీ చెయ్యాలి : భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి తో పాటు డైరెక్టర్స్



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 28):బాలాపూర్ మండలంలో అందరికీ రుణమాఫీ చేయాలని మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మర్రి నరసింహారెడ్డితో డైరెక్టర్స్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంతవరకు బాలాపూర్ మండలంలో అందరికీ రుణమాఫీ కాలేదని రైతు భరోసాను అందరికీ వెంటనే అకౌంట్లో వేయాలని ది భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మర్రి నరసింహారెడ్డి కోరారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ... భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ పరిధిలోని బాలాపూర్ సరూర్నగర్లలో సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశంలో నాదర్గుల్, కుర్మల్ గూడ, బడంగ్పేట్ రైతులు పాల్గొని రుణమాఫీ రైతు భరోసా ఇవ్వడం లేదని సమావేశం జరగకుండా అడ్డుపడ్డారని తెలిపారు. మా సంఘంలో 321 మందికి 212 మందికి రుణమాఫీ కాలేదని ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. కానీ అందరికీ రుణమాఫీ కాలేదని 140 మంది రైతులు రుణమాఫీ (73,80,684) కాని వారు ఇంకా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, భీమిడి జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బి ఆర్ ఎస్ ఎం.ఎం.సి అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బొక్క రాజేందర్రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ పార్టీకి హిందూ, ముస్లిం నాయకుల హాజరు

● సంధాని మజీద్‌లో మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు ● ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 28)ః మేడ్చల్ జిల్లాలోని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలోని సంధాని మజీద్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ పార్టీ మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచింది. ముస్లిం సోదరుల ఆహ్వానంపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ వార్డు మెంబర్ సాయినాథ్ గౌడ్ లతో పాటు అబీబు భాయ్, ఖాజా పాషా, ఎండి జలీల్, ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఇఫ్తార్ సమయానికి ముస్లింలు నమాజ్ అనంతరం ఉపవాసాన్ని విరమించి, అతిథులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంలో హిందూ



ముస్లిం మత పెద్దలు కలిసి భోజనం చేయడం, పరస్పర శుభాకాంక్షలు పంచుకోవడం, మానవతా విలువలను ప్రతిబింబించాయి. శాంతియుత వాతావరణంలో సాగిన ఈ వేడుక ప్రజల మనసులను హత్తుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి "మతాలకు అతీతంగా మనము మానవతా విలువలను ప్రాముఖ్యతనిస్తే సమాజంలో శాంతి, ఐక్యత పటిష్టమవుతాయి.

ఇలాంటి మతసామరస్య కార్యక్రమాలు మరింత విస్తరించాలి," అన్నారు. మత పెద్దలు కూడా ఈ విందు వల్ల సమాజంలో ఆధ్యాత్మిక విలువలతో పాటు పరస్పర గౌరవ భావన పెరుగుతుందనీ, గ్రామీణ స్థాయిలో మతసహిష్ణుత్వానికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

# బంగారు పుస్తెలతాడుపై కన్నేసిన దుండగుడు

● వృద్ధురాలిని నమ్మబలికి చోరీ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

షామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 28)ః షామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన స్థానికులను కలచివేసింది. ఓ వృద్ధ మహిళను బైక్‌పై నమ్మబలికి తీసుకెళ్లి, ఆమె మెడలోని రెండు తులాల బంగారు పుస్తెలతాడు లాక్కుని దుండగుడు పరారయ్యాడు.

**వివరాలోకి వెళితే...**

కీసర మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన సరపల్లి వరలక్ష్మి (వయసు: 80) అదే రోజు ఉదయం దేవరయంజాల్‌కు వెళ్లి పింఛన్ డబ్బులు తీసుకుని తిరిగొస్తున్నారు. తందూరి ఎక్స్ రోడ్ (దొంగల మైసమ్మ చౌరస్తా) వద్ద బస్సు దిగిన ఆమె, కీసర వైపు ఆటో కోసం ఎదురు చూస్తుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి "తిమ్మాయపల్లిలో దింపుతాను" అని చెప్పి తన బైక్‌పై ఎక్కించుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆ వ్యక్తి కొద్దిదూరం వెళ్ళిన తర్వాత డొమోస్ విల్లాస్ సమీపంలోని ఓ వెంచర్‌లోకి ఆమెను తీసుకెళ్లి, మెడలోని బంగారు పుస్తెలతాడు లాక్కుని అక్కడి నుంచి మాయమయ్యాడు. దుండగుడి వయస్సు 25 నుంచి 30 ఏళ్ల మధ్యగా ఉండవచ్చుని, తెల్ల ముక్కు వర్ణం, ఆకుపచ్చ చొక్కా ధరించి ఉండటం, తెలుగు భాషలో మాట్లాడినట్లు బాధితురాలు తెలిపింది. సమాచారం అందుకున్న వెంటనే షామీర్‌పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఎస్సై హారిక, దశరథ్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానికంగా భద్రతా లోపాలపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# జీఎస్టీ పన్ను మాఫీ పథకానికి చివరి అవకాశం

● **మార్చి 31 లోపు చెల్లించిన పన్నుపై వడ్డీ, జరిమానా మాఫీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,28):
జీఎస్టీ అమలులోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొన్న సాంకేతిక సమస్యల వలన పన్ను చెల్లింపులలో వ్యత్యాసాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. దీనిపై జీఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి పన్ను, వడ్డీ మరియు జరిమానా చెల్లించవలసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, పన్ను చెల్లింపుదారుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, 2017-18, 2018-19, 2019-20 సంవత్సరాలకు సంబంధించి పన్ను మొత్తాన్ని చెల్లించినచో దానిపై విధించిన వడ్డీ మరియు జరిమానాను మాఫీ చేసే పథకాన్ని ప్రవేశపెట్టాయి.

**ఈ పథకం కింద పన్ను చెల్లింపుదారులు :**
మార్చి 31, 2025 లోపు పన్ను మొత్తం చెల్లించాలి
జూన్ 30, 2025 లోపు ఉఖిఖీ పోర్టల్ ద్వారా దరఖాస్తు సమర్పించాలి
అప్పీల్ లేదా కోర్టుల వద్ద ఉన్న కేసులకూ ఈ మాఫీ వర్తిస్తుంది




**ప్రత్యేక గమనిక:**
గడువు ముగియడానికి మిగిలిన సమయం కేవలం రెండు రోజులు మాత్రమే. కావున, ఆసక్తిగల పన్ను చెల్లింపుదారులు దరఖాస్తు నమోదు లేకుండానే ముందుగా పన్నును చెల్లించాలని అధికారులు సూచించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని, గడువు దాటిన తరువాత ఈ సౌకర్యం లభించద ని సెంట్రల్ జీఎస్టీ అండ్ కస్టమ్స్ ప్రిన్సిప ల్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్ మరియు స్టేట్ జీఎస్టీ కమిషనర్ హరిత వెల్లడించారు. పన్ను చెల్లింపు లేదా దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే, సంబంధిత జీఎస్టీ అధికారులను సంప్రదించాలని వారు ఒక ప్రకటనలో సూచించారు.

# ప్రతి విద్యార్థి అత్యున్నత పరిశోధన నైపుణ్యత పెంపొందించుకోవాలి

**– నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల**



**హాక్‌స్పింట్-25 పోటీలలో పాల్గొన్న విద్యార్థులు.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 28) : విద్యార్థులు అత్యున్నత పరిశోధన నైపుణ్యతను పెంపోందించుకోవాలని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధి దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం హాక్‌స్పింట్-25 జాతీయ స్థాయి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి 32 కళాశాలల నుండి అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, రోబోటిక్స్, సస్టైనబిలిటీ అండ్ క్లైమేట్ చేంజ్ విభాగాల్లో 32 టీంలుగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య నల్ల మాట్లాడుతూ హాక్‌స్పింట్‌లలో పాల్గొని విద్యార్థులు మేధాసంపత్తిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. సృజనాత్మకత, సాంకేతిక పరిశోధనలు విద్యార్థుల నిబద్ధతతకు అద్దం పడుతుందన్నారు. హ్యాక్‌స్పింట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు(3 టీంలకు) రూ.50 వేల నగదు అందజేసి ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎన్.వి రమేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రాజశేఖర్, సీఎస్‌సీ హెచ్‌వోడీ డాక్టర్ రాజు, అధ్యపకులు స్నేహ, రమ్య, శిరిష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాదు– రైతుల మోసం..

# కాంగ్రెస్ పతనానికి ఇదే ఆరంభం

● ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 28)ః మేడ్చల్ నియోజకవర్గం రైతులపై రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున మోసం చేస్తోందని, రైతుల ఉసురుతో ఈ ప్రభుత్వం పతనమవుతుందని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఘట్కేసర్ ఎఫ్ ఎస్‌సీఎస్ కార్యాలయంలో బ్యాంక్ ఎండీ రాహుల్, సొసైటీ డైరెక్టర్ జిల్లాల పోచి రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డిలతో కలిసి శుక్రవారం రైతు రుణమాఫీ అమలుపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గంలోని 32 వేల మంది రైతుల్లో కేవలం 7000 మందికే రుణమాఫీ జరిగింది. మిగిలిన 25 వేల మంది రైతులు ఇప్పటికీ నిరీక్షణలో ఉన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన బూటకపు హామీలు మరిచిపోయి, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రుణమాఫీ పూర్తయిందని అబద్ధ ప్రచారం చేస్తోందని విమర్శించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బాధ్యతారాహిత్యం మరియు అసమర్థతకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిపోయారని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ లభించకపోవడంతో పంట రుణాల రీషెడ్యూలింగ్ కాక, రైతులు పెట్టుబడులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడానికి బీజేపీ ఉద్యమాల దిశగా సిద్ధమవుతోందని, అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షకైనా వెనకాడబోమని స్పష్టం చేశారు.

సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి

# పదవీ విరమణ తప్పనిసరి

● డిసిసిబి ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 28)ః
నేటి సమాజంలో పనిచేసే ప్రతిప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని డిసిసిబి ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మేకనంపల్లి సొసైటీ సీఈవోగా పనిచేసిన బాలకృష్ణ పదవి విరమణ కార్యక్రమాన్ని మేకనంపల్లి జెకెఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న బాలకృష్ణ మల్లమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మేక వనం పల్లి సీఈవోగా బాలకృష్ణ విధులు నిర్వహిస్తూ అంకితభావంతో పనిచేస్తూ అన్నది కాలంలోనే అందరి మన్ననలు పొందడం విశేషం అన్నారు. సొసైటీలో పాలకవర్గంతో పాటు రైతులతో చిరునవ్వుతో మాట్లాడుతూ రైతుల సాధకబాధకాలుతెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అటు పాలకవర్గానికి ప్రేమగా ఉంటూ సమాధానం చెబుతూ సక్రమంగా విధులు నిర్వహించేవాడు అన్నారు. మీరు శేష జీవితం నిండు ఆరోగ్యంగా ఉండాలని దంపతులు అన్యోన్యంగా ఉండాలని ఆయన కోరారు. విధి నిర్వహణ లో అంకితభావంతో పనిచేసే సీఈవో బాలకృష్ణ సేవలు సహకార సంఘానికి మరింత కాలం అవసరం ఉన్నప్పటికీ వారి సేవలు సేవలను సహకార సంఘనీ అవసరం ఉన్నప్పుడు వినియోగించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్లు రామ్ రెడ్డి, మేక వనంపల్లి సొసైటీ చైర్మన్ పట్లోళ్లఅంజిరెడ్డి, మోమిన్ పేట సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి ,వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డిసిఓ నాగార్జున్,మహమ్మ ద్, సొసైటీ బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి, జి రవీందర్, ఏబీఎనీ నరేష్ ,సీఈవో బ్రహ్మం రవీందర్, శేఖర్, సొసైటీ కార్యవర్గ సభ్యులు సొసైటీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల సాధనకై మాజీ సర్పంచ్‌ల పోస్టుకార్డు ఉద్యమం

★స్థానిక నేతలతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 28): తెలంగాణ వ్యాప్తంగా గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన సర్పంచ్‌లు తమకు రావాల్సిన బకాయి బిల్లుల కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు సాగించాల్సిన దుర్భరస్థితి నెలకొన్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లుల సాధనకు రాష్ట్ర స్థాయిలో పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి ఆయన ముఖ్యమంత్రికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన బిల్లుల కొరకు అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, తమ గోడును పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అప్పటి సర్పంచ్‌లు, ప్రస్తుత మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం పోలీసు వారిచే అణిచివేయడం తగదన్నారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య వైఖరి వీడి మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని లక్ష్మినర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు తులసిరామ్ నాయక్, నక్కపోతు యాదయ్య, భాగ్యమ్మ జంగయ్య, లోక్యా నాయక్, హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసిలు మంజులా చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచులు రామకృష్ణ, వినోద్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు జోగు వీరయ్య, మంగలపల్లి నర్సింహ్మా, గోపాల్ గౌడ్, గురిగళ్ల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం
అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జర్నలిస్టులుప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు. వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని, శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ




తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా అప్పారెడ్డిగూడెం భీమయ్య మేకల దామోదర్ రెడ్డి ఎ.పి.చారి బాలసుబ్రహ్మణ్యం మెక్కొండ ప్రేమ్ రాజ్ వర్కాల చందు బుడిగెళ్ళ బాబురావు కొరని మహేష్ శివ చరణ్ గద్దె యాదగిరి శ్రీకాంత్ అనిల్ సందీప్ కపూర్ ప్రశాంత్ రెడ్డి పవన్ భారతి గౌస్ గోంగూర శ్రీనివాస్ పెండెం రవీందర్ వినోద్ కోట సాయి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(మార్చి 28) : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు సేవ సహకార సంఘంలో డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో 52వ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యవసాయరంగంలో రైతులకు అవసరమయ్యే యంత్రాలను సహకార సంఘాలు రైతులకు సబ్సిడీలో అందజేస్తుందని అన్నారు. సహకార సంఘంలో రుణాలు, గోల్డ్ లోన్ తీసుకున్నవారు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, చాపల యాదగిరి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, భార్గవి, సత్యనారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, సంఘం సెక్రటరీ వై. రాందాస్, కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, నాయకులు కోశికె ఐలయ్య, కందాల బలదేవరెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఎలిమినేటి నరసింహారెడ్డి, రైతులు, సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పారదర్శకంగా ఉన్న భూములను టీజీఐఐసీకి అప్పగింత

## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 28): ప్రభుత్వం ఫార్మాసిటీకోసం రైతుల నుండి సేకరించిన 14 వేల ఎకరాలలో భూములలో పారదర్శకంగా ఉన్న భూములను తెలంగాణ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ...ఫార్మాసిటీ కోసం రైతుల నుండి సేకరించిన భూములు రైతులకు పూర్తి స్థాయి పరిహారం చెల్లించిన భూములను టీజీఐఐసీకి అప్పగించడంతో పాటు, ఆయా భూములలో కంచె(పెన్సింగ్)ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించడానికి వచ్చే పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడం సులభతరం అవుతుందని, పరిశ్రమల స్థాపన ప్రక్రియ వేగవంతం కానుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, ఏసీపీలు, తాహసీల్దార్‌లు, నయాబ్ తహసీల్దార్‌లు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

## రూ. 9లక్షల 8500లు పలికిన కడ్తాల్ తై బజార్ వేలం

★వేలంలో తై బజార్‌ను దక్కించుకున్న గురిగల్ల రాంచంద్రయ్యను సత్కరించిన అధికారులు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 28): కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ సుజాతనాయక్, ఎంపిఓ లాలయ్య, పంచాయతి కార్యదర్శి పి. అల్లాజీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వేలం పాటలో గ్రామపంచాయతికి చెందిన ముగ్గురు పోఆపోటిగా పాల్గొనగా 9లక్షల 8500 రూపాయలకు స్థానిక గురిగల్ల రాంచంద్రయ్య తైబజార్ వేలంను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రాంచంద్రయ్యను మండల అధికారులు, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులుశాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాతనాయక్, ఎంపిఓ లాలయ్యలు మాట్లాడుతూ తైబజార్ వేలం దక్కించుకున్నవారు గ్రామపంచాయతి నిబంధనల మేరకు తైబజార్ రుసుం వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 28): ఈనెల 29వ తేదీ 11 కేవీ సబ్ స్టేషన్ బడంగ్పేట్ ఫీడర్ల మధ్యాహ్నం 2.30 నిమిషాల నుండి 3.00 వరకు 5 గంటల నుండి 5.15 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి వెంకటయ్య వెల్లడించారు. ఉండని ప్రాంతాలు భీష్మా నగర్, షిరిడి ఎంక్లేవ్, గండారెడ్డి కాలనీ, సాయి గోకుల్, సాయి నగర్, రైతు బజారు, లెనిన్ నగర్, హుడా కాలనీ, అన్నపూర్ణ కాలనీ, బృందావన్ కాలనీ, చింతలకుంట, లెనిన్ నగర్ పాత గ్రామం లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు. అదేవిధంగా 11 కేవీ ఫీడలలో 4:30 నుండి 5:00 వరకు విద్యుత్ అంతరాయం తిరుమల నగర్, వినాయక్ హిల్స్ ఫేస్ వన్ ఫేస్ టు ఫేస్ త్రి, తిరుమల నగర్, శ్రీహిల్స్ కాలనీ, కాలనీలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నేడు ఆమనగల్లులో బీసీ కమిషన్ చైర్మన్ సభ్యుల పర్యటన

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 28)నేడు ఆమనగల్లు పట్టణంలోని శ్రీనివాస కాలనీలో ఉదయం 10 గంటలకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు పర్యటిస్తున్నట్లు తహసిల్దార్ సిహెచ్. లలిత చెప్పారు. ఈ సందర్భంగా వారు కాలనీలో నివసిస్తున్న వీరముష్టి, వీరభద్రయ్య కులాల ప్రజల స్థితిగతులను అధ్యయనం చేయనున్నట్లు ఆమె వివరించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలి

▶▶ సినీనటుడు సుమన్ ▶▶ ఘనంగా హైద్రాబాద్ టెక్నో స్కూల్ 14 వ వార్షికోత్సవం ▶▶ పాల్గొన్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి,ఆర్ఆర్ఆర్ ఎస్ఎంఏ నారాయణరెడ్డి ▶▶ ముఖ్య అతిథులను సన్మానించిన కరస్పాండెంట్ రఘురామరెడ్డి, ప్రిన్సిపల్ కవితలక్ష్మీ



కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 28): విద్యార్థులు బాల్య దశనుండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినచో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని సినీనటుడు సుమన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో హైద్రాబాద్ టెక్నో స్కూల్ 14 వ వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సుమన్, బీజేపీ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, ఆర్ఆర్ఆర్ ఎస్ఎంఏ రంగారెడ్డి అధ్యక్షులు జి.నారాయణరెడ్డి,బి.స్మార్ట్ కోశాధికారి మీనీందర్ రావులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సుమన్ మాట్లాడుతూ....గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందిస్తున్న టెక్నోస్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ రఘురామరెడ్డిని అభినందించారు. విద్యార్థులను ఉత్తములు తీర్చడానికి ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. నర్సింహరెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు, తల్లి దండ్రులను గౌరవించాలని, దేశభక్తి, జాతీయ భాలను కలిగి ఉండాలన్నారు. విద్యతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని అన్నారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులలో నైపుణ్యాలను వెలికితీసినప్పుడూ వారు ఉన్నత విద్యావంతులు అవుతారని అన్నారు. 14 సంవత్సరాలు అంచెలంచెలుగా ఎదుగుతున్న టోక్నో స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలలో నృత్యాలు





అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.కవిత లక్ష్మీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో రుచికరమైన హరీస్

● 50 ఏళ్ల క్రితమే పరిచయం ● వివిధ రకాల మసాలా దినుసులతో ప్రియంగా ఆరగిస్తున్న మండలాల వాసులు ● హలీం, హరీస్ తో పోషక విలువలు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 28) :**
కర్జూర తర్వాత ముస్లింలతో పాటు ముస్లిమేతరులు కూడా ఇష్టపడే ఆహార పదార్థం ఏమైనా ఉందంటే.. అది హలీం, హరీస్. పొట్టేలు మాంసం (మటన్)తో తయారు చేసే హలీం, చికెన్తో తయారయ్యే హరీస్లలో పోషకాల్లో వ్యత్యాసం తప్పితే రుచిలో వాటికవే సాటి. రంజాన్ ఉపవాసం పాటించే ముస్లింలు ఇఫ్తార్ తర్వాత వీటిని ఆరగించేందుకు ఆసక్తి కనబరుస్తారు. సాయంత్రం కావడమే ఆలస్యం.. అందరి చూపు అప్రయత్నంగా ఈ ప్రత్యేక వంటకాల్ని తయారు చేసే బట్టీలపై పడుతుంది. మార్కెట్లో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ ప్రభావం వీటిపై కూడా పడింది. హలీం అనేది ఇరానీ వంటకం. దీనికి భారతీయ మసాలా దినుసుల కలయిక మరింత రుచికరం చేసింది. ఒకసారి తింటే మళ్ళీ మళ్ళీ తినాలనిపించే వంటకం ఇది. అయితే మేడ్చల్ మండలంలోనూ హరీస్కు ఆదరణ పెరుగుతుంది. రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద సంఖ్యలో హలీం, హరీస్ దుకాణాలు వెలసి, ముస్లింలతో పాటు ముస్లిమేతరుల నోళ్లు ఊరిస్తున్నాయి.

**50 ఏళ్ల క్రితమే పరిచయం :**
ఒకప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్లకే పరిమితమైన హరీస్ 50 ఏళ్ళ క్రితమే మేడ్చల్ కు పరిచయమైంది. మొదట్లో ఒకటి, రెండు దుకాణాలు మాత్రమే ఉండేవి. కాలక్రమేణా వీటి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం మేడ్చల్ మండలంలో 50కు పైగా హరీస్ దుకాణాలు వెలిశాయి. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై దివాన్ దాబా వద్ద భారీ దుకాణాలు వెలసి విక్రయాలు కొనసాగిస్తున్నాయి. హలీం, హరీస్ రంజాన్కో ప్రత్యేకం కావడంతో ఈ మాసంలో వీటికి ఆదరణ ఎక్కువ. మేడ్చల్ మండలంలో 30 రోజుల్లో సుమారు రూ. 3 నుంచి 5 లక్షల మేర వ్యాపారం జరగుతుందని అంచనా. దీనికితోడు డబుల్కా మీఠా, కద్దూకా ఖీర్, బిర్యానీ విరివిగా లభిస్తున్నాయి.

**వివిధ రకాల మసాలా దినుసులతో :**
హరీస్ తయారీలో కోడి మాంసంతో పాటు గోధుమలు, పాలు, నెయ్యి, వెలుల్లీ, సాజీరా, లవంగాలు, బాదం, పిస్తా, జీడి పప్పు, చిరంజీ పప్పు, దినుసులు, మసాలాలు వినియోగిస్తారు. దీన్ని చేసే విధానం కూడా అందరినీ అబ్బురపరుస్తుంది. తొలుత పెద్ద పాత్రలో చికెన్ ఉడకబెట్టి మెత్తగా నూరుతారు. 3 నుంచి 4 గంటల పాటు నానబెట్టిన గోధుమ రవ్వను ఇందులో కలిపి, తర్వాత పప్పు దినుసులు, మసాలాలు వేసి మెత్తగా రుబ్బుతారు. అయితే దీనిని గ్యాస్, వంట చెరుకు పొయ్యిపైన ఉడకబెట్టరు. ప్రత్యేక తందూరీ పొయ్యిని ఇందుకోసం ఉపయోగిస్తారు. పెద్దవంట పాత్రను ఉంచి, సన్నటి మంటపై రోజంతా తయారు చేస్తారు. ఉడికిన తర్వాత నెయ్యి కలుపుతారు. మొతంగా 7 నుంచి 8 గంటల సమయం పడుతుంది. 50 కిలోల చికెన్తో సుమారు 250 ప్లేట్ల వరకు వస్తుంది. హరీస్ ను పింగాణీ పాత్రల్లో వడ్డించడం అనేది ఆనవాయితీ. అందులో నిమ్మకాయ దోరగా వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, పుదీనా, క్యారెట్, బీట్రూట్ వంటివి అందంగా అమర్చి అందిస్తారు.

**ప్రియంగా ఆరగిస్తున్న మండలాల వాసులు :**
ప్లేట్ హరీస్ రూ.150, హలీం రూ.200 ధర పలుకుతోంది. మరో విశేషమేమిటంటే మహాన గరానికే పరిమితమైన హరీస్ మేడ్చల్ కు విస్తరించినా, ఇప్పటికీ దీని తయారీలో ఉపయోగించే మాసాలా దినుసులు మాత్రం రాజధాని నుంచే తెప్పిస్తున్నారు. వంటకం రూపొందించడంలో కూడా అక్కడి వంటవాళ్ళదే ప్రధాన భూమిక. ఇలా మండలానికి హైదరాబాద్ తో విడదీయరాని బంధం ఏర్పడింది. ఈ వంటకంపై ఉన్న మక్కువకొద్దీ మండలంలోని చుట్టు ప్రక్కల ప్రాంతాల, గ్రామాల నుంచి వారానికోసారైనా తీరిక చేసుకుని మరీ కేంద్రానికి వస్తున్నారు. మరి కొందరు తమ బంధుమిత్రుల కోసం పార్సెల్ తెప్పించుకుంటున్నారు. రంజాన్లో బహుళ ప్రాచుర్యం పొందిన ఈ వంటకాన్ని ముస్లింలు శుభకార్యాల్లోనూ తయారు చేయించడం పట్ల ఆసక్తి కనబరుస్తుండటం విశేష పరిణామం.

**హలీం, హరీస్ తో పోషక విలువలు ఇవీ :**
హలీం, హరీస్ రుచికరమైన ఆహారమే కాదు బలవర్ధకమైంది కూడ. రంజాన్ ఉపవాసం విడిచాక ముస్లింలు తక్షణ శక్తి కోసం దీన్ని ఇష్టపడతారు. మటన్తో తయారు చేసే హలీంతో పోల్చి చూస్తే చికెత్తో తయారయ్యే హరీస్లో పోషక విలులవలు కాస్త తక్కువగానే ఉంటాయి. ప్రతి 100 గ్రాములకు ఆ వ్యత్యాసం కేలరీల్లో పరిశీలిస్తే..

**పోషకాలు:**

**హలీం :**
కొవ్వు పదార్థాలు -1.33
ఫ్యాటీ ఆమ్లాలు -0.12
సోడియం -0.07
పొటాషియం -4.50
ప్రోటీన్లు -8.75
కార్బోహైడ్రేట్లు -1.35

**హరీస్ :**
కొవ్వు పదార్థాలు -0.07
ఫ్యాటీ ఆమ్లాలు -0.05
సోడియం -3.55
పొటాషియం -6.75
ప్రోటీన్లు -0.45
కార్బోహైడ్రేట్లు -0.39




## తిరుమల శ్రీవారి సేవలో జుంటుపల్లి వీరఆంజనేయ భజన మండలి భక్తులు



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 28)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం తిరుపతి తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి సేవలో జుంటుపల్లి,వీరఆంజనేయ భజన భక్తులు, శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో సంకీర్తనలు అలపించారు,దర్శన సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఆలయంలో తితిదే ఆలయ అధికారులు స్వా గతం పలికి భజన ఏర్పాట్లు చేశారు. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతినిత్యం భజన సంకీర్తనలో పాల్గొన్న తిరుపతి దేవస్థానంలో నిత్యం భక్తుల కోరి కొలుచే వారి కొంగు బంగారమై నిలిచే కోనేటి రాయుడికి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి భజన భక్తులు రాములు కృష్ణరెడ్డి, వెంకటప్ప, శ్రీశైల్ రెడ్డి, రవిగౌడ్,రా ములు కిష్టప్ప, చెనప్పవెంకట ప్ప, భీములు, ఆశప్ప, శ్రీహరిగౌడ్, శేఖర్, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుల కోసం సీఎంకు పోస్ట్ కార్డు ద్వారా విన్నపం

● మాజీ సర్పంచుల నేత రాజిరెడ్డి



దోమ, మేజర్న్యూస్ (మార్చి 28)ః
గ్రామాల అభివృద్ధికి అప్పులు తెచ్చిఖర్చు చేసిన మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోస్ట్ కార్డుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి విన్న వించినట్లు వికారాబాద్ జిల్లామాజీ సర్పంచుల నేత కె.రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి పక్ష హోదాలో శాసన సభ ఎన్నికల ముందు ప్రచారం లో రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కి నిధులు వెచ్చించిన సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంబడే చెల్లించి సర్పంచులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారనికానీ ప్రభుత్వం ఏర్పడి పదిహేను నెలలు గడుస్తున్నసర్పంచులకు రావలిసిన పెండింగ్ బిల్లుల మాట ఊసే లేదని రాజిరెడ్డి ప్రస్తావన చేస్తూ రాష్ట్ర సర్పంచ్ల ఐకాసా పిలుపు మేరకు పలువురు సర్పంచులతో కలిసి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు గ్రామాల వారీగా సర్పంచ్లు తమకి గ్రామపంచాయతీ లద్వారా రావాల్సిన బకాయిల వివరాలను నమోదు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం కు పోస్ట్ చేసినట్లు రాజిరెడ్డి చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా అలోచించి వేల మంది సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి వారి మంత్రి వర్గం కు విజ్ఞప్తి చేస్తున్నట్లు రాజిరెడ్డి తెలియజేశారు.

# ప్రజా ప్రభుత్వం ఇది

**నిరుపేదలకు కొండంత అండగా సి ఎం రిలీఫ్ ఫండ్. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లా పల్లి శంకర్**



జిల్లేడు-. చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(. మార్చి.28):. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యంపాపిస్ లో శుక్రవారం నాడు ఎమ్మెల్యే ఆపిసులో చౌదరి గూడెం మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షా ది ముబరక్, చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. మండలములో మొత్తం 42. మందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు. ఏజస్ అలీ. భాస్కర్. జకారం చేంద్రశే కర్. తాజోదిన్. నిలాయా. తదితరులు.

# మోకిల పోలీస్ స్టేషన్‌కు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**-టంగుటూరు భూవివాదం విషయంలో పోలీసుల విచారణకు హాజరు**

**-ఏసిపి రమణ గౌడ్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డిని విచారించిన పోలీసులు**



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 28) ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి మోకిల పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఏసిపి రమణ గౌడ్ ఆధ్వర్యంలో మోకిలా సిఐ వీరబాబు జీవన్ రెడ్డిని విచారించారు. శుక్రవారం రోజున ఆయనను శంకర్పల్లి మండలంలోని టంగుటూరు భూ వివాదం కేసులో పోలీసులు విచారించారు. టంగుటూరులోని తన సొంత భూమి సుమారు 56 ఎకరాలను మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబీకులు కబ్జా చేశారని సామ దామోదర్ రెడ్డి మే 27 2024 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సా మ దామోదర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో పాటుగా ఆయన భార్య రజిత, తల్లి రాజుబాయ్ లపై కేసు నమోదు చేశారు. అయితే ఇటీవలే జీవన్ రెడ్డి భార్య రజిత, తల్లి రాజుబాయ్ లకు హైకోర్టులో బెయిల్ వచ్చింది. కానీ జీవన్ రెడ్డికి హైకోర్టు బెల్ ఇవ్వకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు జీవన్ రెడ్డిని అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ కేసు విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయనకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జీవన్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆర్డర్ కాపీ తో మోకిలా పోలీస్ స్టేషన్కు వచ్చారు. పోలీసులు ఆయనను సుమారుగా మూడు గంటల పాటు విచారించారు. సామ దామోదర్ రెడ్డికి చెందిన 170 ఎకరాలలో ఎంత భూమిని కొనుగోలు చేశారని, ఏ సంవత్సరంలో ఎవరెవరిపై ఎంత భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అని, ఎక్కడ భూమిని ఎంత రేటుకు కొనుగోలు చేశారని జీవన్ రెడ్డిని పోలీసులు ఆరా తీసినట్లు సమాచారం. ఇద్దరి మధ్య ఏర్పడిన వివాదం తదితర విషయాలపై జీవన్ రెడ్డిని పోలీసులు విచారించారని తెలిసింది. ఈ విషయంలో అవసరమైనప్పుడు విచారణకు హాజరుకావాలని, పోలీసులకు సహకరించాలని ఆయనకు తెలిపారు.

నేను ఏ భూమిని కబ్జా చేయలేదు : మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి...

తాను ఏ భూమిని కబ్జా చేయలేదని , సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలీసులకు సహకరించేందుకే తాను పోలీస్ స్టేషన్కు రావడం జరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ తో పోలీస్ స్టేషన్కు వచ్చాను అని, రాజకీయ వేధింపులతోనే, తనపై కేసు నమోదు అయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే భూములను కబ్జా చేస్తారని, విచారణ విషయంలో పోలీసులు ఎన్నిసార్లు పిలిచిన సహకరిస్తారని ఆయన అన్నారు.

## హిందువులందరూ ఇళ్లపై కాషాయ జెండా ఎగరవేయాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 28) హిందూ బంధువులందరూ తెలుగు నూతన సంవత్సరం రోజున తమ ఇండ్లపై కాషాయపు జెండాను ఎగరవేయాలని శంకర్పల్లి బిజెపి సీనియర్ నాయకులు బీర్ల సురేష్ అన్నారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగాది పండగ రోజున ఉదయం 10 గంటలకు శంకర్పల్లి పట్టణ ప్రధాన కూడలిలో కాషాయ పతాకరోహణం ఎగరవేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హిందువులకు ఉగాది పండుగనే నూతన సంవత్సరమని, ప్రతి ఒక్కరు ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యాదయ్య



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 28 ) : చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య షాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన. 35,04,060/- రూపాయలు ముప్పైఐదులక్షల నాలుగువేలఅరవై విలువ గల 35 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన .18,43,000/- రూపాయలు పద్దెనిమిదిలక్షల నలభైమూడువేలు విలువ గల 42చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు చైన్‌ను చోరికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన హుమాయున్‌నగర్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబస్టాప్ చివరి పాయింట్‌వద్ద బస్సు దిగుతున్న ఓ వ్యక్తి మెడలోనుంచి చాకచక్యంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మూడున్నర తులాల బంగారు చైన్,లాకెట్‌ను తస్కరించిన నిందితుల్లో ఓ నిందితుడిని హుమాయున్‌నగర్ పోలీసులు అరెస్టుచేసి,అతనివద్దనుంచి మూడు బంగారు చైన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....నల్గొండ జిల్లాకు చెందిన ఎం. మోహన్‌రెడ్డి,తమ బంధువుల దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు నల్గొండ జిల్లాలో ఆర్టీసి బస్సు ఎక్కి,ఎల్.బి.నగర్‌లోని సాగర్ రోడ్డు బస్టాండ్‌లో దిగాడు. అక్కడినుంచి మెహిదీపట్నంకు మరో బస్సులో ఎక్కి మెహిదీపట్నం చివరి బస్ స్టాప్‌లో దిగుతుండగా,కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బస్సులోకి గుంపుగా చొరబడి,రెప్పపాటులో బాధితుడి మెడలోనున్న మూడున్నర తులాల బంగారు చైన్‌ను లాక్కొని పరారీ అయ్యారని డి.సి.పి. తెలిపారు. బస్సునుంచి కిందికి దిగి మెడలోనున్న బంగారు చైన్ కనబడకపోయేసరికి,వెంటనే బాధితుడు హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదును అందుకున్న తమ పోలీసులు రంగంలోకి దిగి,నిందితులకోసం గాలిస్తుండగా, విజయనగర్ కాలనీలో నాంపల్లి మాంగార్‌బస్తీకి చెందిన ఏ-1 నిందితుడు లక్ష్మణ్ రాథోడ్ (31) బంగారు చైన్‌ను అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితుడినుంచి మూడున్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని,నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసును అదనపు డి.సి.పి.ఏక్బాల్ సిద్దిఖీ ఆదేశాలమేరకు, ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి.కె. విజయ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో,హుమాయున్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మల్లేష్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జి. బాలకృష్ణల ఆధ్వర్యంలో డి.ఎస్.ఐ. అహ్మద్ పాష,పి.ఎస్.క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి.ప్రత్యేకంగా హుమాయున్‌నగర్ క్రైమ్ పోలీసులకు తగిన రికార్డును అందజేస్తామన్నారు.

**చౌదరి గూడ మాజీ జెడ్పీటీసీ. మాజీ సర్పంచ్. తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ మచ్చ సుధాకర్ రావు గారి జన్మ దిన వేడుకలు**



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్.(. మార్చి 27):. మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ మచ్చ సుధాకర్ రావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పడ కంటి వెంకటేష్. చౌదరి గూడ మాజీ సర్పంచ్ గూడ వెంకట స్వామి. తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం ఉపాధ్యక్షుడు. గున్నాలా. చంద్రశేఖర్. ఆర్య వైశ్య. సంఘం అధ్యక్షుడు ఆ కారం చెందు. సద్గురు. మల్లేష్. వర్కల వెంకటేష్. పాల్వాయి శ్రీనివాస్. రాము. ఏ కే శ్రీనివాస్. చెంద్రమౌళి. తదితరులు పాల్గొన్నారు.

## 'ఇండియా కథలు.. అమెరికా వెతలు' చెప్పిన డా.సరోజన బండ!




ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్ ఃపాఠ్యపుస్తక రచన ఎలా ఉండాలనే అంశంపై గొప్పపరిశోధనలు చేసి ప్రభుత్వాలను కదలించిన రచయిత్రి, ఉపాధ్యాయిని డా.సరోజన బండ.రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణాసంస్థ,ప్రాథమిక విద్యాపథకం,ఉన్నతస్థాయి విద్యా అధ్యయన సంస్థలో పనిచేసిన అనుభవాలు డా.సరోజన బండ సొంతం!ఇప్పటివరకు 11పుస్తకాలను వెలువరించిన డా.సరోజన బండ 12వ పుస్తకాన్ని మన ముందుకు తీసుకువచ్చారు. ఇండియా కథలు అమెరికా వెతలు-శీర్షికన ఈ వ్యాససంకలనం వెలువడింది. దీంట్లో తన అమెరికాలో గడిపిన రోజులను , అనుభూతులను , అమెరికా వైభవాన్ని సమ్మోహనం చెంది యాత్రావిశేషాలుగా ఈ పుస్తకాన్ని తీసుకువచ్చారు. 223పేజీల్లో25వ్యాసాలు ఉన్నాయి.మొదటి వ్యాసాలు రచయిత్రి తన బాల్యం,పాఠశాల జీవితం, కుటుం బసంబంధాలతో పాటు నేటి ,విద్యావ్యవస్థ ,ఆరోగ్యం, ఆధునిక జీవితాల గూర్చితన అభిప్రాయాలను ,స్వీయ జీవితాన్ని రాసారు. అమెరికాలోని విద్యావ్యవస్థ, స్త్రీహోదా,ఆరోగ్యం,అమెరికా లోని సామాజిక, రాజకీయ జీవితాలు.పర్యాలకాలను వివరించారు. మనదేశంలో సామాజిక,సాంస్కృతిక జీవితం, విద్య,ఆరోగ్యస్థితులు మారాలని రచయిత్రి ఆకాంక్షించారు. అమెరికా అనుభవాలను తనదైన దృష్టికోణంలో మనముందుంచారు రచయిత్రి డా.సరోజన బండ. మన తెలుగు రాష్ట్రాల్లో సాంస్కృతిక ,సాహిత్య పరిస్థిలను తనదైన విమర్శతో నిస్సంకోచంగా తన అభిప్రాయాలను తెలిపారు. అమెరికాలోని తన కూతురు అపర్ణకడారి దగ్గర ఉండి రచయిత్రి అమెరికాను చూసి యాత్రాఅనుభవాలను వివరించారు. అమెరికా ముఖచిత్రాన్ని తన అక్షరాలతో మనముందు దశ్యమానం చేసేందుకు తన వంతు కృషిచేసారు డా.సరోజన బండ. తన అభిప్రాయాలతో మనం ఏకీభవిస్తామా?లేదా? అనే ప్రశ్న కాకుండా తన 70సంవత్సరాల ఇండియా అందునా తెలుగునేలపై జీవన అనుభవాలు, 15సంవత్సరాలు అమెరికా అనుభవాలను రచయిత్రిగా తను రాయకుండా ఉండలేని పరిస్థితుల్లో తన భావావేశాన్ని మనముందు పరిచారు రచయిత్రి డా.సరోజన బండ!

## క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన ముగ్గురు నిందితులను ప్రత్యేకంగా చిక్కడపల్లి పోలీసులతోకల్సి నగర టాస్క్‌ఫోర్స్ ఎ ో లీ ఎ ు ల ు పట్టుకుని, వారివద్దనుంచి రూ. 2,48,200ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మహ్మద్ ఫిరాసత్ అలీ,నితిన్‌కుమార్,వికాస్ అగర్వాల్‌లుకల్సి నిషేధిత ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆటను నిర్వహిస్తున్నారు. ఈ ముగ్గురిలో మహ్మద్ ఫిరాసత్‌అలీ సబ్ బ్రోకర్,మరో ఇద్దరు అయిన నితిన్ కుమార్,వికాస్ అగర్వాల్‌లుకల్సి గుట్టుచప్పుడుగా రెయిన్‌బజార్,మూసారాంబాగ్,దోమల్‌గూడ ప్రాంతాల్లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య పార్కు ప్రాంతంలో ఈ ముగ్గురు నిందితులు అనుమానస్పదంగా వెళ్లుతుండగా, వారిని పట్టుకుని విచారిస్తే, నేరాన్ని అంగీకరించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఆ ముగ్గురు నిందితులనుంచి రూ. 2,48,200ల నగదు,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘువేంద్ర,ఎస్.ఐ.లు కె. నర్సింహులు,ఎం. మహేష్,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్,సిబ్బందితోపాటు చిక్కడపల్లి పోలీసులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ ను కలిసిన దూబే కాలనీవాసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని దూబే కాలనీ లోని 10 మీటర్ల రోడ్డును లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డుకు అనుసంధానం చేయాలని దూబే కాలనీవాసులు హైడ్రా కమిషనర్‌ను కోరారు. శుక్రవారం దూబే కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను సికింద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దూబే కాలనీ 111 సర్వే నెంబర్ లోని 10 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, కొన్ని సార్లు రోడ్డు రద్దీగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డుకు తమ కాలనీ రోడ్డుకు అనుసంధానం చేస్తే ప్రయాణం సాఫీగా సాగేందుకు వీలుంటుందని కోరారు. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో కాలనీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కాలనీ వాసులు ఉన్నారు.